# టైమ్స్ ఆఫ్ వార్త

తెలుగు దినపత్రిక

ఎడిటర్ : మంజుల దాసు

తెలంగాణ మంగళవారం, 17 - జూన్ - 2025 సంపుటి : 16 సంచిక : 326 పేజీలు 08 వెల : 6/-


## జనగణనకు నోటిఫికేషన్..


విడుదల చేసిన కేంద్ర హెూం శాఖ..

మంచు ఎక్కువగా ఉండే ప్రాంతాల్లో 2026 అక్టోబరు 1 నాటికి పూర్తి..

మిగతా ప్రాంతాల్లో 2027 మార్చి 1కి

34 లక్షల మంది ఎన్యూమరేటర్లు, 1.3 లక్షల మంది సిబ్బందితో నిర్వహణ

అంచనా వ్యయం రూ.13 వేల కోట్లు.. డేటా లీక్ కాకుండా గట్టి చర్యలు



**న్యూఢిల్లీ :** దేశంలో జనాభా లెక్కింపు కార్యక్రమానికి కేంద్ర హెూం శాఖ గెజిట్ నోటిఫికేషన్ విడుదల చేసింది. 16వ జనగణను రెండు దశల్లో నిర్వహించనున్నట్లు అందులో స్పష్టం చేసింది. మొదటి దశ 'హౌజ్ లిస్టింగ్ ఆపరేషన్ (హెచ్ఎల్వో)'లో భాగంగా.. ప్రజల ఇంటి పరిస్థితులు, వారి ఆస్తులు, ఇళ్లల్లో ఉండే సౌకర్యాల వివరాలను సేకరిస్తారు. ఈ ప్రక్రియను 2026 ఏప్రిల్‌లోనే ప్రారంభించనున్నట్లు సమాచారం. ఇక, రెండో దశ (పాపులేషన్ ఎన్యూ మరేషన్)లో భాగంగా ప్రజల సామాజిక, ఆర్థిక, సాంస్కృతిక వివరాలను సేకరిస్తారు. మంచు ఎక్కువగా ఉండే జమ్ము, కశ్మీర్, లద్దాఖ్, ఉత్తరాఖండ్, హిమాచల్ ప్రదేశ్‌లో 2026 అక్టోబరు 1 నాటికి, దేశంలోని మిగతా ప్రాంతాల్లో 2027 మార్చి 1 నాటికి జనగణనను పూర్తిచేయ నున్నట్టు కేంద్రం తన నోటిఫికేషన్ లో వివరించింది. అలాగే.. ప్రజలు తమ వివరాలను ప్రభుత్వ వెబ్‌సైట్‌లో, యాప్‌లో స్వయంగా నమోదు చేసుకునే (సెల్ఫ్ ఎన్యూమరేషన్) వీలునూ కల్పిస్తున్నట్టు తెలిపింది. 34 లక్షల మంది ఎన్యూమరేటర్లు, సూపర్‌వైజర్లు, 1.3 లక్షల మంది సిబ్బందితో.. ట్యాబ్‌ల ద్వారా పూర్తిగా డిజిటల్ విధానంలో నిర్వహించే ఈ భారీ కార్యక్రమానికి రూ.13 వేల కోట్లకు పైగా ఖర్చవుతుందని అంచనా. సమాచార సేకరణకు సంబంధించి ఈ ఏడాది అక్టోబరు నుంచే ఎన్యూమరేటర్లకు, సూపర్‌వైజర్లకు శిక్షణ ఇవ్వనున్నారు.

మిగతా 8లో..



## రైతు భరోసా విడుదల

ఒకేరోజు రూ.2,350 కోట్ల నగదు బదిలీ

41.25 లక్షల మంది రైతుల ఖాతాల్లో జమ

కొత్త రైతుల నమోదుకు 20 వరకు గడువు


టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

వానాకాలం రైతు భరోసా నగదు బదిలీకి రాష్ట్ర ప్రభుత్వం సోమవారం శ్రీకారం చుట్టింది. ఒకే రోజు రెండెకరాల వరకు ఉన్న రైతులకు నిధులు విడుదల చేశారు. ఎకరాకు రూ.6 వేల చొప్పున.. తొలుత ఎకరా వరకు ఉన్న రైతులకు.. ఆ తర్వాత రెండు ఎకరాల వరకు ఉన్న రైతుల ఖాతాలకు నగదు జమ చేశారు. మొత్తం రెండెకరాల లోపున్న 41.25 లక్షల మంది రైతులకు సంబంధించిన 39.16 లక్షల ఎకరాలకు రూ.2,349.84 కోట్ల రూపాయలను బదిలీ చేశారు. మంగళవారం మూడెకరాల వరకు భూమి ఉన్న రైతులకు రైతు భరోసా వేయనున్నారు. మొత్తం ప్రక్రియను కేవలం వారం రోజుల వ్యవధిలోనే పూర్తి చేయటానికి ప్రభుత్వం ఏర్పాట్లు చేసింది. గతంలో బీఆర్ఎస్ హయాంలో రైతుబంధు వేయటానికి ఎకరానికి ఒక రోజు చొప్పున.. పది రోజుల నుంచి పక్షం రోజుల వరకు నగదు బదిలీ చేసిన సందర్భాలున్నట్లు రాష్ట్ర మంత్రివర్గంలో చర్చకు వచ్చింది. ఈక్రమంలో నిధులు సమకూర్చుకొని కేవలం వారం రోజుల్లోపు ప్రక్రియ పూర్తి చేయాలనే నిర్ణయానికి వచ్చారు. ఈమేరకు నిధుల సమీకరణ చేపట్టారు. ఇటీవల రిజర్వు బ్యాంకు నుంచి రూ.3 వేల కోట్లను ప్రభుత్వం అప్పు తీసుకుంది. తర్వాత మరో రూ.4 వేల కోట్లకు ఇండెంట్ పెట్టింది. ఎకరానికి రూ.6 వేల చొప్పున పంపిణీ చేయటానికి... కోటిన్నర ఎకరాలకు రూ.9 వేల కోట్లు అవసరమవుతున్నాయి. ఇప్పటికే రూ.7 వేల కోట్లను ప్రభుత్వం సర్దుబాటు చేసుకుంది. మరో రూ. 2 వేల కోట్లను కూడా జమ చేసి వారం రోజుల్లోపే.. రైతుభరోసా నగదు బదిలీని పూర్తి చేసేలా కసరత్తు చేస్తోంది. మరోవైపు.. క్రయవిక్రయాలు, మ్యుటేషన్‌తో యాజమాన్య హక్కులు పొందిన కొత్త రైతులను రైతు భరోసా పథకంలో చేర్చేందుకు ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ నెల ఐదో తేదీ వరకు కొత్తగా పట్టాదారు పాస్ పుస్తకాలు వచ్చిన రైతులను చేర్చాలని, ఈ నెల 20వతేదీ లోపు నమోదు పూర్తి చేయాలని వ్యవసాయశాఖ డైరెక్టరేట్ నుంచి ఆదేశాలు జారీ చేశారు.

మిగతా 8లో..

## రైతే రాజు.. ఆ దిశగానే ప్రజాపాలన

### ప్రొఫెసర్ జయశంకర్ అగ్రికల్చర్ యూనివర్సిటీ 'రైతు నేస్తం'లో సీఎం రేవంత్ రెడ్డి



పాల్గొన్న ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మంత్రులు

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

రైతు బాగుంటేనే రాజ్యం బాగుంటుందనీ, రాష్ట్ర ఆదాయానికి మూలం వ్యవసాయమని సీఎం రేవంత్ రెడ్డి చెప్పారు. పరిశ్రమలకు మాత్రమే సబ్సిడీ విధానంలో భూములు, రాయితీలు ఇవ్వడం కాదని.. వ్యవసాయ రంగంలో సబ్సిడీతో రైతులను ప్రోత్సహించేలా ప్రణాళికలు సిద్ధం చేయాలని అధికారులకు సీఎం సూచించారు. తమ ప్రభుత్వం 18 నెలల్లో రైతుల కోసం రూ.లక్ష కోట్లు ఖర్చు పెట్టిందన్నారు. రంగారెడ్డి జిల్లా రాజేందర్‌నగర్‌లోని ప్రొఫెసర్ జయశంకర్ అగ్రికల్చర్ యూనివర్సిటీలో సోమవారం రాష్ట్ర వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో 'రైతు నేస్తం' కార్యక్రమం నిర్వహించారు. వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, ఇతర మంత్రులతోపాటు సీఎస్, ఇతర ఉన్నతాధికారులు హాజరయ్యారు. రాష్ట్రంలోని 1600 రైతు వేదికల నుంచి సుమారు 6 లక్షల మంది రైతులు పాల్గొన్నారు. వీడియో కాన్ఫరెన్స్‌లో రైతులు సీఎంతో నేరుగా మాట్లాడే అవకాశం కల్పించారు. రైతులతో మాట ముచ్చట అనంతరం సీఎం రేవంత్‌రెడ్డి మాట్లాడారు. ర్కైటతు ఆశీర్వాదం లేకపోతే ఎవరూ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయలేరన్నారు. వార్డు మెంబర్ నుంచి ముఖ్యమంత్రి, పార్లమెంట్ సభ్యుల వరకూ రైతుల అండ ఉంటేనే గెలుపు సాధ్యమని తెలిపారు. ఇందిరమ్మ ప్రజాపాలనలో రైతు సంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీట వేస్తోందన్నారు. ఏకకాలంలో రైతులకు రుణమాఫీ చేసిన ఘన కాంగ్రెస్ ప్రభుత్వానికే దక్కుతుందన్నారు. గత ప్రభుత్వం పదేండ్లు అధికారంలో ఉండి రెండు దఫాలుగా రైతులను మోసం చేసిందని ఆరోపించారు. రుణమాఫీ పేరుతో ఓట్లు దండుకుని గద్దెనెక్కి రైతులను మోసం చేసిందన్నారు. ప్రజాపాలనలో రైతు సంక్షేమాన్ని చూసి ఓర్వలేక.. వీధి నాటకాలతో బయలుదేరారని విమర్శించారు. పదేండ్ల పాలనలో నాటి ప్రభుత్వం తెలంగాణకు ఇచ్చింది 'నెత్తిమీద అప్పు.. చేతిలో చిప్ప' అన్నారు. పదేండ్లలో చేసిన విధ్వంసం.. వందేండ్లు అయినా కోలుకోలేని పరిస్థితిలో ఉందన్నారు. సర్పంచ్‌ల కు బిల్లులు, రిటైర్డ్ అయిన వారికి బెనిఫిట్స్, చివరికి విద్యార్థులకు ఫీజు రీయింబర్స్‌మెంట్ కూడా ఇవ్వలేని పరిస్థితి ఉందన్నారు. దీన్ని చక్కబెట్టడానికి రోజుకు 18గంటలు పనిచేసినా సరిపోవడం లేదన్నారు. వరి సాగు చేస్తే ఉరే అని గత పాలకులు చెబితే.. చివరి గింజ వరకూ కొనుగోలు చేస్తామని ప్రజా ప్రభుత్వం చెబుతోందన్నారు. పేదలకు సన్న బియ్యం ఇచ్చేందుకు రైతులను సన్న వడ్లు పండించాలని ప్రోత్సహించామన్నారు. సన్న వడ్లకు రూ.500 బోనస్ ప్రకటించి, రాష్ట్రంలో 60 శాతం పంట దిగుబడిని పెంచినట్టు తెలిపారు. రైతులు పండించిన సన్న వడ్లతోనే ఈ రోజు పేదలకు సన్నబియ్యం అందిస్తున్నట్టు స్పష్టం చేశారు. వరి పండించడంలో ఆంధ్రప్రదేశ్, పంజాబ్, హర్యానాను దాటి తెలంగాణ దేశంలోనే నెంబర్ వన్ స్థానంలో నిలిచిందన్నారు.

**బీఆర్ఎస్ చావు రాజకీయం చేస్తోంది :** పదేండ్లు అధికారంలో ఉన్న బీఆర్ఎస్ ప్రభుత్వం తెలంగాణ ప్రజలపై రూ.8 లక్షలా 20 వేల కోట్ల అప్పు మోపిపోయిందని సీఎం అన్నారు. అప్పుల కుప్పల నుంచి గట్టెక్కేందుకు తలపానం తోకకు వస్తోందన్నారు. ఎన్ని ఇబ్బందులు ఉన్నా రైతులకు 9 రోజుల్లో

మిగతా 8లో..

## కులాంతర ప్రేమే వారికి శాపమై..

8లో..

సమాజాన్ని ఎదిరించలేక తనువు చాలించిన కులాంతర ప్రేమికులు...



## బనకచర్లపై నిర్ణయం తీసుకోలేదు

### కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి, బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు జి.కిషన్‌రెడ్డి



టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

కేంద్ర ప్రభుత్వం బనకచర్ల ప్రాజెక్టు విషయంలో ఎ టువంటి నిర్ణయం తీసుకోలేదని కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి, బిజెపి రాష్ట్ర అ ధ్యక్షుడు జి.కిషన్‌రెడ్డి పునరుద్ఘాటించారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం బనకచర్ల ప్రాజెక్టుపై సమర్పించిన ప్రీ-ఫీజిబిలిటీ రిపోర్ట్ (పీఎఫ్ఆర్)ను కేంద్ర ప్రభుత్వం పూర్తిగా అధ్యయనం చేయాల్సి ఉందని చెప్పారు. భారతీయ జనతా పార్టీ (బిజెపి) రాష్ట్ర కా ర్యాలయంలో సోమవారం నిర్వహించిన మీడియా సమావేశంలో కిషన్‌రెడ్డి మాట్లాడుతూ బనకచర్లపై తెలంగాణ నుంచి లేవనెత్తిన అంశంపై ఇప్పటికే ఏపీ ప్రభుత్వం ఒక నివేదిక కేంద్ర జలశక్తి మంత్రిత్వశాఖకు, సెంట్రల్ వాటర్ కమిషన్‌కు ఇచ్చిందని తెలిపారు. జల ఒప్పందాలపై విధానాలు, నిబంధనలు, నదులపై ఉన్న మార్గదర్శకాలు, అనేక రాష్ట్రాల అభిప్రాయాలు పరిగణనలోకి తీసుకున్న తర్వాతే సెంట్రల్ వాటర్ కమిషన్ సమగ్రంగా పరిశీలన జరుపుతుందని వెల్లడించారు. సెంట్రల్ వాటర్ కమిషన్ నిర్ణయం తీసుకున్న తర్వాత ఆ నివేదిక కేంద్ర ప్రభుత్వానికి వచ్చినప్పుడు కేంద్ర ప్రభుత్వం సరైన నిర్ణయం తీసుకుంటుందని పేర్కొన్నారు. అయితే కొంతమంది దుందుడుకు విధానంతో కేంద్రమంత్రులు ఏం చేస్తున్నారంటూ బీజేపీపై విమర్శలు చేయడం సమంజసం కాదని తెలిపారు.

మిగతా 8లో..

## అవినీతి ఎక్కడుందో చెప్పాలి.. ఎసిబి అధికారులనే నిలదీశా

ఒకే ప్రశ్నను తిప్పితిప్పి అడిగారు ఇదో లొట్టపీసు కేసు..

రేవంత్‌రెడ్డి ఓ లొట్టపీసు సిఎం

మమ్మల్ని జైల్లో పెట్టి పైశాచిక ఆనందం పొందాలని సిఎం ప్రయత్నం

తెలంగాణ ప్రతిష్ఠ పెంచాను తప్ప తప్పు చేయలేదు

ఈకార్ కేసులో విచారణ అనంతరం కెటిఆర్

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

తెలంగాణ ప్ర తిష్టను ఆకాశమంత ఎత్తుకు తీసుకుపోయే ప ని చేశానే కానీ తాను ఎలాంటి తప్పు చేయలేద ని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ అన్నారు. నాలుగు గోడల మధ్య కాదు..నాలుగు కోట్ల మంది ముందు ఫార్ములా ఈ రేసు గు రించి అసెంబ్లీలో చర్చిద్దామంటే రేవంత్ రెడ్డి పారిపోయారని విమర్శించారు. రూ.50 లక్షల డబ్బుల బ్యాగుతో అడ్డంగా దొరికి నెల రో జులు జైల్లో ఉన్న రేవంత్ రెడ్డి, తమను కూడా ఏదో ఒక కేసులో ఇరికించి జైలుకు పంపాలన్న శాడిస్ట్ ఆలోచనతో ఉన్నాడని కెటిఆర్ ఆరోపించారు. అందులో భాగంగానే తెలంగాణ సాధించిన కెసిఆర్‌ను, మాజీ మంత్రి హరీష్ రావును కాళేశ్వరం కమిషన్ ముందుకు, తనను ఎసిబి విచారణకు పిలుస్తున్నాడని చెప్పారు. ఇవన్నీ లొట్టపీసు కేసులు అని, రేవంత్ రెడ్డి ఓ లొట్ట పీసు ముఖ్యమంత్రి అంటూ ఘాటు విమర్శలు చేశారు. ఫార్ములా ఈ-కార్ రేసింగ్ కేసులో



సోమవారం కెటిఆర్ అవినీతి నిరోధక శాఖ(ఎసిబి) విచారణ కాగా, ఆయనను సుమారు 8 గంటలపాటు ఎసిబి ప్రశ్నించింది. అవసరమైతే మరోసారి విచారణకు రావాల్సి ఉంటుందని ఎసిబి అధికారులు కెటిఆర్‌కు తెలిపారు. విచారణ ముగిసిన తర్వాత కెటిఆర్ తెలంగాణ భవన్‌కు చేరుకున్నారు. అక్కడ బిఆర్ఎస్ అగ్రనేత, మాజీ మంత్రి హరీష్‌రావు,

మిగతా 8లో..

since 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com
జనరల్ న్యూస్
GENERAL NEWS
మంగళవారం, 17-06-2025
2

## రైతు నేస్తంలో పాల్గొన్న తహసిల్దార్



టైమ్స్ ఆఫ్ వార్త చింతకాని

మండల పరిధిలోని నాగులవంచ రైతు వేదిక నందు జరిగిన రైతు నేస్తం వీడియో కాన్ఫరెన్స్ లో మండల్ తాసిల్దార్ కూరపాటి అనంతరాజు పాల్గొన్నారు. రైతులు ముఖ్యమంత్రి ప్రసంగం, మంత్రుల ప్రసంగాలతోపాటు వ్యవసాయ అధికారుల సూచనలను పాటించారు.కార్యక్రమంలో సొసైటీ చైర్మన్ శేషగిరిరావు, ఏఈఓ కళ్యాణి ,ఏఈఓ కార్తీక్,రిటైర్డ్ గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు అంబటి శాంతయ్య, వివిధ గ్రామాల రైతు సంఘం నాయకులు పరస గాని లక్ష్మణ్,తోటకూర వెంకట నరసయ్య, ముత్తినేని వెంకటేశ్వరరావు, ఎల్లంపల్లి సతీష్, ఆలస్యం రవి, మద్దినేని వెంకటేశ్వరరావు, ఆలస్యం శ్రీను, కొరివి వీరయ్య, అయినాల నాగేశ్వరరావు,కోలేటి పెద్ద బ్రహ్మం, నాగుల వంచ, సీతంపేట , తిమ్మినేని పాలెం, చిన్నమండవ, తిరుమలాపురం, పాతర్లపాడు గ్రామానికి చెందిన రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ప్రజావాణి సమస్యల పరిష్కారానికి సమన్వయంతో చర్యలు

### జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-



ప్రజావాణి కార్యక్రమంలో అందిన దరఖాస్తుల పరిష్కారంపై సంబంధిత అధికారుల సమన్వయంతో చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ తెలిపారు. సోమవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో మంచిర్యాల, బెల్లంపల్లి రాజస్వ మండల అధికారులు శ్రీనివాస్ రావు, హరికృష్ణ లతో కలిసి అర్జీదారుల నుండి దరఖాస్తులు స్వీకరించారు. మందమర్రి మండలం పొన్నారం గ్రామానికి చెందిన చింతకుంట్ల పోషం సారంగపల్లి గ్రామ శివారులో తన తండ్రి పేరిట గల భూమిని సర్వే చేయించి, భూ భారతి ఆన్ లైన్ రికార్డులలో తన పేరు నమోదు చేసి, పట్టాదారు పాస్ పుస్తకం మంజూరు చేయాలని కోరుతూ అర్జీ సమర్పించారు. దండేపల్లి మండలం నెల్కి వెంకటాపూర్ గ్రామానికి చెందిన నీరటి మల్లేష్ తన తల్లి లేబర్ కార్డు కలిగి ఉండి, అనారోగ్య కారణంగా మరణించిందని, తన తల్లికి సంబంధించిన ఉపాధి కూలీ డబ్బులు ఇప్పించాలని కోరుతూ, దరఖాస్తు అందజేశారు. జన్నారం మండలం పొనకల్ గ్రామానికి చెందిన ముల్కల్ల ప్రభాకర్ కొనకల్ గ్రామ శివారులోని ఊర చెరువు భూమిని కొందరు అక్రమంగా కబ్జా చేశారని, ఈ విషయమై సమగ్ర విచారణ జరిపి తగు చర్యలు తీసుకొని ప్రజలకు న్యాయం చేయాలని కోరుతూ అర్జీ సమర్పించారు. జైపూర్ మండలం రామారావు పేట గ్రామానికి చెందిన నూతి శ్రీహరి తనకు సదరం మెడికల్ సర్టిఫికెట్ ఇప్పించి, పెన్షన్ మంజూరు చేయాలని కోరుతూ అర్జీ సమర్పించారు. హాజీపూర్ మండలం గుడిపేట గ్రామానికి చెందిన లగిశెట్టి కమలాకర్ తనకు వారసత్వంగా సంక్రమించిన గ్రామ శివారులోని భూమిని ఒక వ్యక్తి అక్రమంగా ఆక్రమించేందుకు ప్రయత్నిస్తున్నందున, భూమి కొలతలు చేసి, తనకు న్యాయం చేయాలని కోరుతూ, దరఖాస్తు అందజేశారు. కాసీపేట మండలం దుబ్బగూడెం గ్రామానికి చెందిన పరకాల అపర్ణ కెకె ఓపెన్ కాస్ట్ లో ఆర్ అండ్ ఆర్ దుబ్బగూడెం, పెద్దనపల్లి శివారులో నిర్వాసితులకు కేటాయించిన ప్లాటు, ప్యాకేజీలో అర్హత గల తనకు వర్తింపజేయలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. బెల్లంపల్లి మండలం బూదకుర్దు గ్రామానికి చెందిన మేడం వజ్రమ్మ ఒంటరి మహిళ అయిన తనకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ, ప్రజావాణి కార్యక్రమంలో అందిన ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి, సంబంధిత అధికారుల సమన్వయంతో పరిష్కరించే దిశగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## ఎమ్మార్పీఎస్ గ్రామ కమిటీ ఎన్నిక



టైమ్స్ ఆఫ్ వార్త చింతకాని

ఖమ్మం జిల్లా చింతకాని మండలం అనంతసాగర్ గ్రామంలో మండల ప్రధాన కార్యదర్శి వేల్పుల హరికృష్ణ అధ్యక్షత వహించగా..జిల్లా ప్రధాన కార్యదర్శి రవీంద్ర,మండల అధ్యక్షుడు చిర్రా ఉపేందర్ మాదిగ ఆధ్వర్యంలో నూతన గ్రామ కమిటీని ఎన్నుకోవడం జరిగింది.గ్రామ కమిటీ అధ్యక్షుడిగా వల్లపు కనకరాజును ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది, అలాగే ఉపాధ్యక్షులుగా వేర్పుల శ్రీకాంత్, ప్రధాన కార్యదర్శిగా వేర్పుల ఉపేందర్, ప్రచార కార్యదర్శి నకరికంటే ఉపేందర్ కార్య దర్శిగా రాయల వంశీ అధికార ప్రతినిధిగా రాయల నాగబాబును మరియు కమిటీ సభ్యులుగా.రాయల తిరుపతిరావు,వేల్పుల కోటేశ్వరరావు, రాయల చందు, కన్నెగంటి వీరయ్య, రాయల మహేష్, పల్లపు విష్ణు,రాయల నాగరాజు,రాయల అనిల్,సూరపల్లి భాస్కర్,రాయల నాగరాజు,సురపల్లి యాకోబు, రాయల అజయ్,రాయల గోపి, సూరపల్లి సైదులను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.

## మునీర్ పేరిట పురస్కారాలు అందజేయాలి

### మునీర్ విగ్రహాన్ని ఏర్పాటు చేయాలి

### రెవల్యూషన్ యూత్ ఆధ్వర్యంలో సింగరేణి సీఎండి కి వినతిపత్రం

టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-



సీనియర్ జర్నలిస్టుగా, తెలంగాణ ఉద్యమ నేతగా సేవలందించి, ఇటీవల మరణించిన ఎండి మునీర్ విగ్రహాన్ని ఏర్పాటు చేయడంతో పాటు, సింగరేణిలో మునీర్ పేరిట పురస్కారాలు అందజేయాలని రెవల్యూషన్ స్వచ్ఛంద సేవా సమితి అధ్యక్షుడు, జర్నలిస్ట్ అనిల్ భగత్, ఉపాధ్యక్షుడు అక్బర్ లు కోరారు. ఈమేరకు హైదరాబాద్ లోని సింగరేణి భవనంలో సింగరేణి సిఎండి ఎం బలరాం నాయక్ కు రివల్యూషన్ యువజన స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా అనిల్ భగత్, అక్బర్ లు మాట్లాడుతూ, సీనియర్ పాత్రికేయులు మునీర్ విగ్రహం ఏర్పాటు, అలాగే గని కార్మికులకు అందించే అవార్డులు మునీర్ పేరిట అందించాలనీ కోరారు. కోల్ బెల్ట్ లో సింగరేణి సంస్థ నిర్వహిస్తున్న ప్రతి అభివృద్ధి కార్యక్రమాలతో నల్ల నేలలో నెలకొన్న సామాజిక సమస్యల పై అక్షర రూపం ఇస్తున్న జర్నలిస్టులకు మునీర్ పేరిట ఉత్తమ జర్నలిస్ట్ అవార్డులు ప్రతి సంవత్సరం అందించాలన్నారు. మునీర్ మృతి సమాజానికి తీరని లోటు అని, మునీర్ విగ్రహం ఏర్పాటు కోసం త్వరలో కోల్ బెల్ట్ లో మునీర్ అభిమానులతో కమిటీని ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. బండ కింద బ్రతుకులకు బరోసా ఇచ్చిన మునీర్ మృతి నల్ల నేలకు తీరని లోటు అని, సింగరేణి చరిత్రలో మునీర్ ప్రజల హృదయాల్లో సజీవంగా నిలిచి ఉంటారన్నారు. ఈ సందర్భంగా సింగరేణి సిఎండి ఎన్ బలరాం సీనియర్ పాత్రికేయులు మునీర్ జర్నలిస్టులకు ఆదర్శమని తెలిపారన్నారు. ఈకార్యక్రమంలో రెవల్యూషన్ యూత్ సభ్యులు ప్రవీణ్, సాయి, దీపక్, జాఫర్ లు ఉన్నారు.

## మంత్రి వాకటి శ్రీ హరిని కలిసిన బొమ్మకంటి సైదులు..

టైమ్స్ ఆఫ్ వార్త - బోనకల్



తెలంగాణ రాష్ట్ర క్యాబినెట్ లో ఇటీవల జరిగిన మంత్రివర్గ విస్తరణ భాగంగా పశు సంవర్ధక మత్స్య, యూత్ అండ్ స్పోర్ట్స్ శాఖ మంత్రి గా బాధ్యతలు స్వీకరించిన మంత్రి వాకటి శ్రీహరి ముదిరాజ్ ను సోమవారం మత్స్య శాఖ ఖమ్మం జిల్లా కన్వీనర్ బొమ్మకంటి సైదులు మర్యాద పూర్వకంగా కలిసి అభినందనలు శుభాకాంక్షలు తెలియ జేశారు. వారు రాజకీయం గా మరెన్నో పదవులు అవరోదించాలని, ప్రజాక్షేత్రంలో మరెన్నో సేవలందించాలని కోరారు.

## పిఆర్పి జాప్యంతో అసంతృప్తితో సింగరేణి అధికారులు

### అధికారులకు త్వరితగతిన పిఆర్పి చెల్లించాలి

### సిఎంఓఏఐ ఏరియా అధ్యక్షుడు రమేష్

టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-



బొగ్గు గనుల్లో పని చేస్తున్న అధికారులందరికీ జీతంలో భాగమైన పెర్ఫార్మెన్స్ రిలేటెడ్ పే (పిఆర్పి) 2022-23 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి కోలిండియాలో జూన్,2024లో చెల్లించబడినప్పటికీ, సింగరేణిలో ఇప్పటివరకు చెల్లింపు చేయకపోవడం పట్ల అధికారులు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారని, త్వరగా సింగరేణిలో పనిచేసే అధికారులకు పిఆర్పి చెల్లింపునకు ఏర్పాటు చేయాలని సిఎంఓఏఐ ఏరియా అధ్యక్షుడు ఎస్ రమేష్ డిమాండ్ చేశారు. సోమవారం ఏరియా జనరల్ మేనేజర్ కార్యాలయంలో ఏరియా జీఎం జి దేవేందర్ కు సిఎంఓఏఐ ఆద్వర్యంలో వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఏరియా అధ్యక్షుడు రమేష్ మాట్లాడుతూ, పిఆర్పి చెల్లించాలని పలుమార్లు వినతిపత్రాలు సమర్పించిన ప్రయోజనం లేకుండా పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. పిఆర్పి చెల్లింపులో మరింత జాప్యం జరిగితే నిరసన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని, అందులో భాగంగానే నేడు సింగరేణి సిఎండి కి, ఏరియా జనరల్ మేనేజర్ కు వినతిపత్రం అందజేయడం జరిగిందన్నారు. సమయ భావన లేకుండా, సింగరేణి అభివృద్ధే ధ్యేయంగా పనిచేస్తూ, సింగరేణి అధిక ఉత్పత్తికి, ఉద్యోగుల రక్షణకు ముందుండే అధికారులకు, జీతంలో భాగమైన పిఆర్పి త్వరలో చెల్లించాలని కోరారు. ఈ కార్యక్రమంలో యూనియన్ ఉపాధ్యక్షుడు డి నాగవర్ధన్, జాయింట్ కార్యదర్శులు ఆర్ నరేష్, కె రవి, జాయింట్ కోశాధికారి ఎం సంతోష్, యూనియన్ కార్యవర్గ సభ్యులు, ఏరియా ఎస్ఓటు జిఎం విజయ్ ప్రసాద్, కేకే ఓసిపి ప్రాజెక్ట్ అధికారి ఎం మల్లయ్య, శాంతిఖని గని ప్రాజెక్ట్ అధికారి ఎండి ఖాదీర్, కేకే గ్రూప్ ఏజెంట్ రాంబాబు, ఏరియా పర్సనల్ మేనేజర్ ఎస్ శ్యాంసుందర్, సీనియర్ అధికారులు, పాల్గొన్నారు.

## మా సర్టిఫికెట్లు ఇచ్చి, న్యాయం చేయండి


### ప్రతిభ జూనియర్ కళాశాల విద్యార్థుల వేడుకోలు



జిల్లా కేంద్రమైన మంచిర్యాల పట్టణంలోని కాలేజీ రోడ్ లో గల ప్రతిభ జూనియర్ కళాశాల విద్యార్థులు తమ సర్టిఫికెట్లు తమకు ఇప్పించి, తమకు న్యాయం చేయాలని జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారులను వేడుకున్నారు. ఈ మేరకు సోమవారం విద్యార్థులు, విద్యార సంఘాల ఆధ్వర్యంలో జిల్లా ఇంటర్మీడియట్ విద్య శాఖ అధికారి కార్యాలయం లో వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా విద్యార్థులు మాట్లాడుతూ, ఈ సంవత్సరం ఇంటర్మీడియట్ విద్యను పూర్తిచేసుకుని, కళాశాలకు సర్టిఫికెట్ల కోసం వెళితే, కళాశాల మూసివేసి ,తాళాలు వేసి ఉండడం జరిగిందన్నారు. కళాశాల యాజమాన్యాన్ని ఫోన్ ద్వారా సంప్రదించేందుకు ప్రయత్నించగా, వారి ఫోన్ లు స్విచ్ ఆఫ్ వస్తున్నాయని తెలిపారు. అదేవిధంగా కళాశాల గేటుకు ఎవరు అనుమతి లేకుండా ప్రవేశించకూడదని, ప్రవేశించిన వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని ఫ్లెక్సీలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. అధికారులు స్పందించి తమ చదువుకు సంబంధించిన సర్టిఫికెట్లు ఇచ్చి, తమకు న్యాయం చేయాలని కోరారు. ఈ సందర్భంగా విద్యార్థి సంఘాల నాయకులు మాట్లాడుతూ, విద్యార్థులకు న్యాయం చేయని పక్షంలో ఆందోళనలు నిర్వహిస్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో జాతీయ విద్యార్థి సమైక్య (జీవీఎస్) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చేరాల వంశీ, బీసీ విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షుడు పూరేళ్ల నితీష్, కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు.

## జూపిటర్స్ కోచింగ్ సెంటర్‌ను సీజ్ చేయాలి

### ప్రజావాణిలో జిల్లా కలెక్టర్ కు వినతిపత్రం



టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-

జిల్లా కేంద్రమైన మంచిర్యాల పట్టణంలోని కాలేజీ రోడ్ లో ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా, కనీస సౌకర్యాలు, ఎలాంటి అనుమతులు లేకుండా నిర్వహిస్తున్న జూపిటర్స్ నవోదయ, సైనిక్ కోచింగ్ సెంటర్ పై చట్టపరంగా చర్యలు తీసుకొని, కోచింగ్ సెంటర్ ను సీజ్ చేయాలని తెలంగాణ విద్యార్థి జన సమితి జిల్లా అధ్యక్షుడు బచ్చలి ప్రవీణ్ కుమార్ కోరారు. ఈ మేరకు సోమవారం జిల్లా సమీకృత కార్యాలయ సముదాయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో తెలంగాణ విద్యార్థి జన సమితి ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ కుమార దీపక్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ, కోచింగ్ సెంటర్ ను విద్యాశాఖ, మున్సిపల్, అగ్నిమాపక శాఖ, వివిధ ఏ ఇతర శాఖల నుండి ఎలాంటి అనుమతులు లేకుండా, నిర్మాణం సైతం పూర్తికాని మూడంతస్తుల ఇంటి భవనంలో, కింద కుటుంబాల నివసిస్తుండగా, పై అంతస్తులో కోచింగ్ సెంటర్ నిర్వహిస్తున్నారన్నారు. 08 నుండి 12 సంవత్సరాల వయస్సు గల పిల్లలను అడ్మిషన్లు తీసుకుంటూ, ఒక్క అడ్మిషన్ విలువ కోచింగ్, హాస్టల్ కు లక్షలలో అధిక ఫీజులు వసూలు చేస్తూ, విద్యను వ్యాపారం చేస్తూ, వివిధ స్టేషనరీ సామాన్లు అమ్ముతున్నారని ఆరోపించారు. ఆ భవనంలో ప్రమాదాలు పొంచి ఉన్నాయని, తెలిసి తెలియని చిన్న పిల్లలను అడ్మిషన్ తీసుకొని ఉంచడం వలన ఏదైనా ప్రమాదాలు జరగరానిది జరుగుతే ఎవరు బాధ్యత వహిస్తారని ప్రశ్నించారు. పిల్లల బంగారు భవిష్యత్తును సంబంధిత అధికారులు దృష్టిలో పెట్టుకొని, విచారణ జరిపించి, అధిక ఫీజులను అరికట్టి, ప్రభుత్వ నిబంధనలను తుంగలో తొక్కి నిర్వహిస్తున్న ఆ కోచింగ్ సెంటర్ యాజమాన్యం పై చట్టపరమైన చర్యలు తీసుకొని సీజ్ చేయాలన్నారు.

## మండలంలో రైతు నేస్తం కార్యక్రమం



టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-

మండలంలోని సండ్రోన్ పల్లి, బొక్కలగుట్ట లో గల రైతువేదికల్లో సోమవారం రైతు నేస్తం కార్యక్రమం వేరువేరుగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా దృశ్య శ్రవణ మాధ్యమంతో ఏర్పాటు చేసిన ఏర్పాటులతో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి 1031 రైతు వేదికలకు వీడియో కాన్ఫరెన్స్ అనుసంధానం చేయడం తోపాటు వానాకాలం- 2025 రైతు భరోసా విడుదల ప్రకటనను మండలంలోని రైతులు ప్రత్యక్ష ప్రసారం మాధ్యమం విధానంతో వీక్షించారు. ఈ కార్యక్రమంలో మండల తహశీల్దార్ సతీష్ కుమార్, మండల ఎంపీడీవో ఎన్ రాజేశ్వర్, మండల వ్యవసాయ అధికారిని జి కిరణ్మయి, వ్యవసాయ విస్తరణ అధికారులు ముత్యం తిరుపతి, ఎస్ కనకరాజు, హార్టికల్చర్ అధికారి కళ్యాణి, ఆయిల్ పామ్ మ్యాట్రిక్స్ కంపెనీ ఫీల్డ్ ఎగ్జిక్యూటివ్ అజయ్, రైతులు కమల మనోహర్ రావు, రాయమల్లు, బి తిరుపతి, అన్నం మధునయ్య, కే శ్రీనివాస్, మహేందర్ రెడ్డి, తిరుపతి లు పాల్గొన్నారు.

## పిజిటి పోస్టు భర్తీ కొరకు దరఖాస్తుల స్వీకరణ

### మంచిర్యాల తెలంగాణ ఆదర్శ పాఠశాల ప్రిన్సిపల్ బుచ్చన్న

టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-

జిల్లా కేంద్రమైన మంచిర్యాల పట్టణంలోని రాజీవ్ నగర్ లో గల తెలంగాణ ఆదర్శ పాఠశాలలో ఖాళీగా ఉన్న పిజిటి (బోటనీ) పోస్టును గంటల ప్రాతిపదికన భర్తీ చేసేందుకు అర్హులైన అభ్యర్థుల నుండి దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుందని తెలంగాణ ఆదర్శ పాఠశాల ప్రిన్సిపల్ బుచ్చన్న సోమవారం ప్రకటనలో తెలిపారు. అభ్యర్థులు సంబంధిత సబ్జెక్టులో పిజి కలిగి ఉండి బిఈడి లో ఉత్తీర్ణులై ఉండాలన్నారు. అర్హత గల అభ్యర్థులు జూన్ 19 లోగా విద్యార్హత పత్రాలతో ఆదర్శ పాఠశాలలో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. అభ్యర్థులకు జూన్ 20న ఆదర్శ పాఠశాలలో డెమో ఉంటుందని తెలిపారు. ఇతర వివరాలకు 9949015156 నెంబర్లో సంప్రదించ వచ్చునన్నారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

## నిజామాబాద్ పోలీస్ కమిషనర్‌ను కలిసిన 7వ బెటాలియన్ కమాండెంట్



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ క్రైమ్

నిజామాబాద్ పోలీస్ కమిషనర్ పి. సాయి చైతన్య ను డిచ్పల్లి లోని 7వ బెటాలియన్ కమాండెంట్ పి. సత్య నారాయణ మర్యాద పూర్వకంగా కలిశారు. నిజామాబాద్ పోలీస్ కమిషనర్ కార్యాలయంలో ఆయన సీపీకి పువ్వుల మొక్కను అందజేశారు. ఈ సందర్భంగా పోలీస్ కమీషనర్.. బెటాలియన్ కమాండెంట్ ను స్వాగతిస్తూ అభినందించారు.

టైమ్స్ ఆఫ్ వార్త since: 2007
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com
జనరల్ న్యూస్ GENERAL NEWS
మంగళవారం, 17-06-2025


## యోగాతో సంపూర్ణ ఆరోగ్యం, మానసిక ఉల్లాసం

### ఏరియా జిఎం జి దేవేందర్



టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-

అందరూ ప్రతిరోజు గంట సమయాన్ని కేటాయించి యోగా చేసినట్లయితే ఆరోగ్యంతో పాటు మానసిక ఉల్లాసం కలుగుతుందని ఏరియా జిఎం జి దేవేందర్ తెలిపారు. అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకల సందర్భంగా సింగరేణిలో యోగా డే కార్యక్రమంలో భాగంగా సోమవారం ఏరియా జిఎం కార్యాలయం నిర్వహించిన కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన ఉద్యోగులతో కలిసి యోగ నిర్వహించారు. ఈ సందర్భంగా జిఎం జి దేవేందర్ మాట్లాడుతూ, ముందుగా సింగరేణి ఉద్యోగులకు, అధికారులకు యూనియన్ నాయకులకు అంతర్జాతీయ యోగా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. అంతర్జాతీయ యోగ చేసిన సందర్భంగా సింగరేణిలో యోగా డే కార్యక్రమాలలో భాగంగా జూన్ 16 నుండి జూన్ 21 వరకు ఏరియాలోని అన్ని గనులు, విభాగాలలో యోగ కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ప్రస్తుత కాలంలో ఆరోగ్యంగా ఉంటేనే ఇమ్యూనిటీ తోపాటు ఇన్ఫెక్షన్ లు సైతం రాకుండా ఆరోగ్యంగా ఉంటామన్నారు. ఉద్యోగులు ఆరోగ్యంగా ఉంటూనే, సింగరేణి సంస్థ మూడు పువ్వులు ఆరు కాయలుగా, ఉత్పత్తి ఉత్పాదకత, రక్షణతో కూడిన ఉత్పత్తిని సాధించుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏరియా పర్సనల్ మేనేజర్ ఎస్ శ్యాంసుందర్, గుర్తింపు కార్మిక సంఘం ఏఐటియుసి స్ట్రక్చరల్ కమిటీ సభ్యుడు సివి రమణ, సివిల్ డిజిఎం రాము, ఐఇడి ఎస్ఈ(ఐకే) కే కిరణ్ కుమార్, డివైపిఎం ఆసిఫ్, ఫారెస్ట్ అధికారి రమణారెడ్డి, ఐటి డివై మేనేజర్ రవి, జిఎం కార్యాలయ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# కమ్యునిస్టులతోనే హక్కుల సాధన

### సిపిఐ జాతీయ సమితి సభ్యులు బాగం హేమంతరావు

టైమ్స్ ఆఫ్ వార్త చింతకాని

దేశంలో కార్మికులు, కర్షకులు ప్రజలకు హక్కులు సాధించి పెట్టడంలో కమ్యూనిస్టు పార్టీలు కీలక పాత్ర పోషించాయని సిపిఐ జాతీయ సమితి సభ్యులు బాగం హేమంతరావు తెలిపారు. సోమవారం సిపిఐ చింతకాని మండల 17వ మహాసభ లచ్చగూడెం గ్రామంలో అమరజీవి బాల నాగేందర్ రెడ్డి ప్రాంగణంలో కూచిపుడి రవి, మార్గం శ్రీను,గుండ్ల బేబీ రాణి ల అధ్యక్షతన జరిగింది. తొలుత మహాసభల ప్రారంభ సూచికంగా ఏర్పాటు చేసిన అరుణ పతాకాన్ని బాగం హేమంత రావు ఆవిష్కరించారు. అమర వీరుల స్మారక స్తూపానికి నివాళులర్పించారు. ఈ సందర్భంగా జరిగిన సభలో బాగం హేమంతరావు మాట్లాడుతూ వందేళ్లుగా సిపిఐ, కమ్యూనిస్టు పార్టీలు దేశానికి ఏమి చేశాయని కొంత మంది అవివేకులు మాట్లాడుతున్నారని ఆయన తెలిపారు. భారతదేశ. స్వాతంత్ర్య ఉద్యమంలో పాల్గొని స్వాతంత్ర్యం తర్వాత కూడా ప్రజల, కార్మికుల, కర్షకుల హక్కుల కోసం అనునిత్యం సిపిఐ పోరాటం చేస్తుందన్నారు. సిపిఐ తో పాటు ఇతర కమ్యూ నిస్టు పార్టీలు కలిసి పోరాటం చేయడం వల్లనే దేశంలో జమీందారులు, జాగీర్దారులు, పటేల్ పట్వారీ వ్యవస్థలు రద్దయ్యాయన్నారు. ఎంతో మంది భూములు లేని పేదలకు భూములు కల్పించిందన్నారు. ఏఐటియుసి ఆధ్వర్యంలో చేసిన పోరాటాల ఫలితంగా 44 కార్మిక హక్కుల చట్టాలను కల్పించుకున్నారు. సిపిఐ ఆధ్వర్యంలో చేసిన పోరాటాలు అజరామరమన్నారు. ప్రస్తుత యువతకు కూడా కమ్యూనిస్టు పార్టీ అవశ్యకత గురించి తెలపాల్సిన అవసరం ఉందన్నారు.



దేశంలో రాచరిక వ్యవస్థను నిర్మూలించడానికి నైజాం నిరంకుశ పాలనను పారద్రోలడానికి సిపిఐ అలుపెరుగని పోరాటం చేసిందన్నారు. కమ్యూ నిస్టు పార్టీ చేసిన పోరాటాలు నేటి యువత తెలుసుకోవాలన్నారు. పాలకులు అవలంభిస్తున్న ప్రజా వ్యతిరేక విధా నాలపై పోరాటాలు సాగించాలన్నారు. సిపిఐ బలోపేతానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. పేద ప్రజలకు ఇండ్లు కట్టించాలని మొట్టమొదటి సారి అసెంబ్లీలో ప్రస్తావించింది కమ్యూనిస్టులేనని ఆయన తెలిపారు. 1973లో ప్రతిపక్ష నేతగా ఉన్న సిపిఐ శాసన సభ్యులు మహ్మద్ రజబ్ధలీ పేదలకు ఇండ్లు కట్టుకోవడానికి ఐదువేలు మంజూరు చేయా లని అడగగా అప్పటి ముఖ్యమంత్రి జలగం వెంగళరావు ఒప్పుకున్నారన్నారు. అప్పుడు కమ్యూని స్టులు అడిగిన ఐదువేల రూపాయల నుంచి ఇప్పుడు ఐదు లక్షల వరకు ఇల్లు కట్టు కోవడానికి ప్రభుత్వం నిధులను మంజూరు చేస్తుందంటే అది కమ్యూనిస్టుల చలువేన న్నారు. 2006లో రైతులకు రుణమాఫీ చేయా లని బ్యాంకుల ఎదుట సిపిఐ ఆధ్వర్యంలో 48 గంటల పాటు ఆందోళన కార్యక్రమాన్ని నిర్వహిస్తే అవహేళన చేశారని రైతులకు రుణమాఫీ ఎలా చేస్తారని ఎద్దేవా చేశారన్నారు. ఇప్పుడు రుణమాఫీ చేయడానికి ప్రభుత్వాలు ముందుకు వచ్చాయని ఆయన తెలిపారు. ప్రభుత్వ రంగ ఆస్తులు కార్పొరేట్ లకు ధారాదత్తం చేస్తున్నారన్నారు. బీజేపీ హయాంలో మతోన్మాదం హెచ్చుమీరుతుందన్నారు. రైతులకు మద్దతు ధర కల్పించడంలో మోడీ పూర్తిగా విఫలమయ్యారన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ఎన్నికల హామీలను అమలు చేయాలని లేని పక్షంలో కేసిఆర్ కు పట్టిన గతి పడుతుందన్నారు. ఆరు గ్యారెంటీలు రైతు రుణమాఫీ,రైతు భరోసా తక్షణమే అమలు చేయాలన్నారు. పంటల భీమా పథకాన్ని అమలు చేయాలన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లు మంజూరి చేయాలన్నారు. ప్రజా సమస్యలపై సిపిఐ రాజీలేని పోరాటం చేస్తుందన్నారు. స్థానిక సంస్థలు ఎన్నికల్లో పార్టీ సత్తా చాటాలన్నారు. ఈ సమావేశంలో పార్టీ రాష్ట్ర సమితి సభ్యులు జమ్ముల జితేందర్ రెడ్డి కొండపర్తి గోవిందరావు ,జిల్లా కార్యవర్గ సభ్యులు ఏపూరి రవీంద్రబాబు సింగు నరసింహారావు, మేకల నరసింహారావు, సీతామాలక్ష్మి ,వ్యకాస జిల్లా కార్యదర్శి ఏసు , పార్టీ మండల కార్యదర్శి పావులూరు మల్లికార్జున రావు, జిల్లా సమితి సభ్యులు దూసరి శ్రీరాములు, రాసాల మోహన్ రావు బోనకల్ మండల కార్యదర్శి యంగల ఆనందరావు, చింతకాని మండల సహాయ కార్యదర్శి అబ్బూరి మహేష్ , దూసరి గోపాలరావు తదితరులు పాల్గొన్నారు. నూతన కార్యదర్శిగా దూసరి గోపాలరావు చింతకాని మండల నూతన కార్యదర్శిగా దూసరి గోపాలరావు , సహాయ కార్యదర్శులుగా అబ్బూరి మహేష్, మార్గం శ్రీనుతో పాటు 48 మందితో నూతన కమిటీ ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

## సింగరేణి సిఎండి కార్యాచరణ అభినందనీయం

టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-

సింగరేణి సంస్థను వినూత్న రీతిలో విస్తరించేందుకు తక్కువ ఖర్చుతో చిన్న పరిశ్రమల చెంతనే విక్రయించేలా రూపొందిస్తున్న సింగరేణి సిఎండి బలరాం నాయక్ కార్యాచరణ అభినందనీయమని జిల్లాలోని సింగరేణి శ్రీరాంపూర్ ఏరియా ఆర్కే 5 గని ఐఎన్టియుసి యూనియన్ పిట్ కార్యదర్శి నంబయ్య, అసిస్టెంట్ పిట్ సెక్రటరీ రవి మోతె లు సోమవారం ప్రకటనలో తెలిపారు. హైదరాబాద్ లోనే బొగ్గు విక్రయ కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని యోచిస్తుందని, దీంతో బొగ్గు విక్రయాలు జోరందుకుంటాయని ఆశాభావం వ్యక్తంచేశారు.



## లక్ష్మీపూర్ వద్ద ఎక్స్ ప్రెస్ బస్సులు ఆపాలి



టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-

జిల్లాలోని కోటపల్లి మండలం ఎన్హెచ్ 63 రహదారిలో ఉన్న లక్ష్మీపూర్ వద్ద స్టేజి వద్ద ఎక్స్ ప్రెస్ బస్సులు ఆపాలని సిపిఎం జిల్లా కార్యదర్శి సంకె రవి కోరారు. ఈ మేరకు సోమవారం జిల్లా కేంద్రమైన మంచిర్యాల పట్టణంలోని టీజీ ఆర్టీసీ డిపో మేనేజర్ శ్రీనివాసులకు సిపిఎం ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సంకె రవి మాట్లాడుతూ, ఎన్హెచ్ 63 లక్ష్మీపూర్ గ్రామం వద్ద ఎక్స్ ప్రెస్ బస్సులు ఆపకపోవడం వల్ల అన్నారం, అర్జున గుట్ట, రాపనపల్లి, వెల్మపల్లి, లక్ష్మీపూర్ ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఈ ఐదు గ్రామాల ప్రజలకు ఆర్టీసీ సౌకర్యం ఉండాలంటే లక్ష్మీపురం బస్టాప్ వద్ద ఎక్స్ ప్రెస్ బస్సులు ఆపాలని కోరారు. దీనిపై డిపో మేనేజర్ సానుకూలంగా స్పందించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బోడంకి చందు, జిల్లా కమిటీ సభ్యులు దుంపల రంజిత్ లు పాల్గొన్నారు.

## చదరంగం పోటీలను విజయవంతం చేయండి



టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-

పట్టణంలోని బురదగూడెంలో గల లిటిల్ ఫ్లవర్స్ ఉన్నత పాఠశాలలో జూన్ 21న అయిదు వేల రూపాయల పారితోషికంతో ఎస్సార్ ఓపెన్ టు ఆల్ చదరంగం పోటీలను, అండర్ 13, 19 జిల్లా స్థాయి ఎంపిక పోటీలు నిర్వహించడం జరుగుతుందని, ఈ పోటీల్లో చదరంగం క్రీడాకారులు అధిక సంఖ్యలో పాల్గొని, విజయవంతం చేయాలని తెలంగాణ రాష్ట్ర చెస్ అసోసియేషన్ మాజీ ఉపాధ్యక్షుడు ఎండి సిరాజ్ ఉర్ రెహమాన్, చెస్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు దామెర్ల సిద్దయ్య, ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా చెస్ అభివృద్ధి కమిటీ చైర్మన్ ఈగ కనకయ్య, చెస్ అసోసియేషన్ జిల్లా ఉపాధ్యక్షుడు డి కృష్ణ చైతన్య ఆచార్య, టోర్నమెంట్ సంయుక్త కార్యదర్శి మెండ్రపు రవీందర్ లు సోమవారం ప్రకటనలో తెలిపారు. ఈ పోటీలు తెలంగాణ చెస్ అసోసియేషన్, మంచిర్యాల జిల్లా చెస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరుగుతుందని, ఈ టోర్నమెంట్ కు కన్వీనర్ గా ఎస్ రవీందర్ వ్యవహరిస్తారని తెలిపారు. చెస్ పోటీలు స్విస్ లీగ్ పద్ధతిలో నిర్వహించడం జరుగుతుందన్నారు. పోటీలో గెలుపొందిన క్రీడాకారులకు సర్టిఫికెట్ తో పాటు కేటగిరి ప్రకారం అండర్ 7, 9, 11, 15, 17 అన్ని విభాగాల నుండి ఏజ్ గ్రూప్ వారిగా ప్రథమ, ద్వితీయ బహుమతులు అందజేయడం జరుగుతుందన్నారు. ఈటోర్నమెంట్లో పాల్గొనే క్రీడాకారులకు ఉచితంగా భోజన సదుపాయం కల్పించడం జరిగిందని తెలిపారు. పోటీలో పాల్గొనే క్రీడాకారులు ప్రవేశ రుసుము 150 రూపాయలు చెల్లించాలని సూచించారు. ఈ టోర్నమెంట్ కు చీఫ్ ఆర్బిటర్ గా కే కరుణాకర్ రెడ్డి వ్యవహరిస్తారన్నారు. మరిన్ని వివరాలకు బి ప్రశాంత్, అసిస్టెంట్ ఆర్బిటర్ అంబాల కల్పన, సెల్ నెంబర్ 8978146456 నందు సంప్రదించాలని సూచించారు.

## దైనందిన జీవితంలో యోగాను భాగం చేసుకోవాలి

### జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్




టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-

ప్రతి ఒక్కరు తమ దైనందిన జీవితంలో యోగాను భాగం చేసుకోవాలని, యోగాను కొంత సమయం కేటాయించుకోవాలని, ఆరోగ్యాన్ని పెంపొందించుకోవాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ తెలిపారు. సోమవారం జిల్లాలోని నస్పూర్లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో మంచిర్యాల, బెల్లంపల్లి రాజస్వ మండల అధికారులు శ్రీనివాస్ రావు,హరికృష్ణ, అధికారులతో కలిసి జూన్ 21న నిర్వహించనున్న అంతర్జాతీయ యోగా దినోత్సవం సంబంధిత గోడప్రతులను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ,ఆరోగ్యానికి మించిన సంపద లేదని, ప్రతి ఒక్కరు నిత్యం యోగా కొరకు కొంత సమయం కేటాయించుకొని, ఆరోగ్యాన్ని పెంపొందించు కోవాలని సూచించారు. ఇందులో భాగంగా ప్రజలకు అవగాహన కల్పించేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని,ఆయుష్ శాఖ ఆధ్వర్యంలో జిల్లాలోని 100 ఆయుష్మాన్ ఆరోగ్య కేంద్రాలు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు,వైద్యశాలలు,ఆసుపత్రులలో కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందన్నారు. ఈ సంవత్సరం ఒక భూమి, ఒక ఆరోగ్యం కోసం యోగా అనే నినాదంతో ప్రపంచ వ్యాప్తంగా యోగా దినోత్సవాన్ని జరుపుకుంటున్నారని తెలిపారు. జిల్లాలో నిర్వహించే యోగా దినోత్సవంలో స్వచ్ఛంద సంస్థలు, ప్రజలు భాగస్వాములు కావాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆయుష్ శాఖ వైద్యాధికారి డాక్టర్ పద్మజ, వైద్యాధికారులు, డాక్టర్ మేఘన, ప్రోగ్రాం అధికారి కృపాబాయి,మాస్ మీడియా అధికారి బుక్క వెంకటేశ్వర్లు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## వ్యాపార విస్తరణ ప్రాజెక్టుల్లో మరింత వేగం పెరగాలి

### పనులు మందకొడిగా సాగితే ఉపేక్షించేది లేదు

### సింగరేణి సిఎండి ఎన్ బలరామ్




టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-

సింగరేణి సంస్థ తన వ్యాపార విస్తరణ చర్యల్లో భాగంగా చేపట్టిన ప్రాజెక్టులను, పనులను మరింత వేగవంతంగా నిర్వహించాలని, మందకొడిగా పనులు కొనసాగితే ఉపేక్షించేది లేదని సింగరేణి సిఎండి ఎన్ బలరామ్ వివిధ విభాగాల అధికారులను ఆదేశించారు. హైదరాబాద్ సింగరేణి భవన్ నుంచి సోమవారం నిర్వహించిన వీడియో సమావేశంలో సింగరేణి సంస్థ వ్యాపార విస్తరణ చర్యల్లో భాగంగా చేపట్టిన సోలార్ విద్యుత్, పవన విద్యుత్, బ్యాటరీ స్టోరేజ్, జియో థర్మల్ విద్యుత్, గ్రీన్ హైడ్రోజన్ ప్లాంట్, కీలక ఖనిజాల ఉత్పత్తి, జాయింట్ వెంచర్ల ఏర్పాటు, కార్బన్ డయాక్సైడ్ నుండి మిథనాల్ తయారీ, సర్ఫేస్ కోల్ గ్యాసిఫికేషన్, భూగర్భ గనుల్లో కోల్ గ్యాసిఫికేషన్ తదితర 28 రకాల ప్రాజెక్టులు, పనులపై ఆయన సంబంధిత అధికారులతో సుదీర్ఘంగా చర్చించారు. కొన్ని ప్రాజెక్టులపై ఇప్పటికే ప్రాథమిక అవగాహనకు రావడం, కొన్ని పనుల పట్ల ఒప్పందాలు కుదుర్చుకోవడం జరిగిందని, మరికొన్ని పనులపై ఏజెన్సీలతో అధ్యయనం జరుగుతుందని, సింగరేణి సంస్థకు ఈ వ్యాపార విస్తరణ చర్యలు ఎంతో అవసరం కనుక ఈ పనులను మరింత నిర్వహించాలని ఆయన కోరారు. వివిధ విభాగాల వారు తమకు కేటాయించిన పనులపై వివరించగా, ఆయన పనులలో జరుగుతున్న జాప్యంపై అసహనం వ్యక్తం చేశారు. మరో 10 రోజులకల్లా ప్రతీ పనిలో ప్రగతి కనిపించాలన్నారు. ఇకపై ప్రతీ వారం బొగ్గు ఉత్పత్తిపైనే కాకుండా ప్రత్యేకంగా వ్యాపార విస్తరణ ప్రాజెక్టులపై సమీక్ష ఉంటుందని స్పష్టంచేశారు. సింగరేణి యాజమాన్యం, రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు కూడా సింగరేణి వ్యాపార విస్తరణ చర్యల పట్ల సానుకూల ధోరణితో ఉన్నాయని, ఈ సదవకాశాన్ని సద్వినియోగం చేసుకుంటూ, వ్యాపార విస్తరణ చర్యలు త్వరగా అమలులోకి తీసుకురావాల్సిన అవసరం ఉందన్నారు. ఈ సమావేశంలో ఇంకా కేంద్ర ప్రభుత్వ ఆదేశం మేరకు క్వార్టర్ల పైన చేపట్టాల్సిన రూఫ్ టాప్ సోలార్ పవర్ గురించి, కోల్ వాషరీల ఏర్పాటు, హైడ్రాలిక్ కన్వేయర్ల ఏర్పాటు వంటి విషయాలపై లోతుగా చర్చించారు. ఈ అండ్ ఎం డైరెక్టర్ డి సత్యనారాయణ రావు, ఆపరేషన్స్ డైరెక్టర్ ఎల్వి సూర్యనారాయణ,ప్రాజెక్ట్స్ అండ్ ప్లానింగ్ డైరెక్టర్ కె వెంకటేశ్వర్లు, డైరెక్టర్ పర్సనల్ గౌతమ్ పొట్రు, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కోల్ మూమెంట్ ఎస్డిఎం సుభాని, జిఎం సిపిపి ఏ మనోహర్, జిఎం మార్కెటింగ్ ఎన్వి రాజశేఖర్ రావు, సింగరేణి థర్మల్ పవర్, సోలార్ పవర్, రీసెర్చ్ అండ్ డెవలప్ మెంట్, సింగరేణి సివిల్, బిజినెస్ డెవలప్ మెంట్, తదితర 20 శాఖల జనరల్ మేనేజర్లు పాల్గొన్నారు.

## ప్రజావాణి ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలి

### జిల్లా కలెక్టర్ టీ. వినయ్ కృష్ణారెడ్డి

### ప్రజావాణికి 123 ఫిర్యాదులు



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ కలెక్టరేట్

ప్రజావాణి కార్యక్రమానికి ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని కలెక్టర్ టి. వినయ్ కృష్ణారెడ్డి అధికారులకు సూచించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 123 ఫిర్యాదులు అందాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను కలెక్టర్ తో పాటు అదనపు కలెక్టర్లు అంకిత్, కిరణ్ కుమార్, జెడ్పీ సీఈఓ సాయాగౌడ్, డీపీఓ శ్రీనివాస్, ఏసీపీ శ్రీనివాస్ లకు అర్జీలు సమర్పించారు. కాగా, ఫిర్యాదులను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ., సమస్యలను సత్వరమే పరిష్కరించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.


## జిల్లా జడ్జిని కలిసిన కలెక్టర్

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ కలెక్టరేట్



నిజామాబాద్ జిల్లా పాలనాధికారిగా ఇటీవలే బాధ్యతలు చేపట్టిన కలెక్టర్ టి. వినయ్ కృష్ణారెడ్డి సోమవారం జిల్లా న్యాయమూర్తి జీ. వీ. ఎన్. భరతలక్ష్మిని మర్యాదపూర్వకంగా కలిశారు. జిల్లా న్యాయస్థానాల సముదాయ భవనంలోని జిల్లా జడ్జి ఛాంబర్ లో ఆమెకు పూల మొక్కను అందించారు. జిల్లా స్థితిగతులపై, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో చేపట్టే కార్యక్రమాలపై ఇరువురు కొద్దిసేపు చర్చించారు.

## ఇంటర్ సప్లిమెంటరీలో 57.46శాతం ఉత్తీర్ణత



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ విద్యావిభాగం

నిజామాబాద్ జిల్లాలో 2024 - 25 విద్యాసంవత్సరానికి గాను గత మే నెలలో జరిగిన సప్లమెంటరీ పరీక్షలలో జిల్లాలో 57.46% మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించినట్లు జిల్లా ఇంటర్ విద్య అధికారి తిరుమలపుడి రవికుమార్ తెలిపారు. జనరల్ సెకండియర్ లో మొత్తం 6,497 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కాగా 3,733 మంది విద్యార్థులు ఉత్తీర్ణులై 57.46% ఉత్తీర్ణత సాధించారన్నారు. అదేవిధంగా వోకేషనల్ సెకండియర్ లో మొత్తం 899 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరుకాగా 503 మంది విద్యార్థులు మొత్తం 55% మంది ఉత్తీర్ణత సాధించారని తెలియజేశారు. అలాగే మొదటి సంవత్సరం జనరల్ విద్యార్థులు 10, 098 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరుకాగా 5, 851 మంది విద్యార్థులు పాస్అయ్యారని, 58% ఉత్తీర్ణత సాధించారని జిల్లా ఇంటర్ విద్య అధికారి తెలియజేశారు. అలాగే ఒకేషనల్ మొదటి సంవత్సరంలో 1,420 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కాగా 903 మంది విద్యార్థులు పాసై 63.59% ఉత్తీర్ణత సాధించారని జిల్లా ఇంటర్ విద్య అధికారి తెలియజేశారు. రాష్ట్ర మొత్తం మీద రెండవ సంవత్సరంలో ఉత్తీర్ణత శాతం 20వ స్థానంలో ఉండగా,మొదటి సంవత్సరం ఉత్తీర్ణత శాతం 26వ స్థానంలో ఉందని డి ఐ ఈ ఓ రవికుమార్ వివరించారు. కాగా పరీక్షలకు హాజరైన విద్యార్థులు తమ జవాబు పత్రాలను రీవాల్యుయేషన్,వెరీ వెరిఫికేషన్ చేసుకోవాలనుకునే వారు ఈనెల 17 నుంచి 23 వరకు ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోవాలని వెల్లడించారు.

TIMES OF VARTHA (17-06-2025)MA_nelgiri main pages (13-02).qxd 6/17/2025 5:41 AM Page 4

since: 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com



# అత్యాధునిక విద్యను అందించేందుకే కేఓఎస్ ఐ - 20

### కాకతీయ విద్యాసంస్థల డైరెక్టర్ చెరుకూరి రామోజీరావు

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ విద్యావిభాగం



పోటీ ప్రపంచంలో విద్యారంగాభివృద్ధిలో భాగంగా అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో కూడిన నాణ్యమైన విద్యను జిల్లాకు అందించాలనే ఉద్దేశంతో కాకతీయ విద్యాసంస్థల ఆధ్వర్యంలో కేఓఎస్ ఐ - 20ని ప్రారంభించామని కాకతీయ విద్యాసంస్థల డైరెక్టర్ చెరుకూరి రామోజీరావు అన్నారు. 2025 - 26 విద్యా సంవత్సరానికి గాను నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని సుభాష్ నగర్ లో గల ఓల్డ్ బిఎస్ఎన్ఎల్ బిల్డింగ్ లో పాఠశాలల పునః ప్రారంభోత్సవాన్ని పురస్కరించుకొని కేఓఎస్ ఐ - 20ని ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఒక తరగతి గదిలో కేవలం 20 మంది విద్యార్థులకు మించకుండా తరగతి గదిలో పాఠాలు నిర్వహిస్తున్నామని, ప్రతి విద్యార్థికి ఉపాధ్యాయులు బోధించే ప్రతి అంశం క్లుప్తంగా అర్థమయ్యే విధంగా అటువంటి పద్ధతిలో ఈ విద్యా విధానాన్ని నిర్వహిస్తున్నామన్నారు. ప్రస్తుత సాంకేతిక యుగంలో స్మార్ట్ స్టడీస్ ను ప్రాథమిక స్థాయి విద్యార్థుల నుంచే అందుబాటులోకి తెచ్చామన్నారు. చిన్ననాటి నుంచే విద్యార్థులకు చదువు భారం కాకుండా సులువైన పద్ధతిలో ఈ విద్యా విధానం ఉంటుందన్నారు. అంతేకాకుండా ఇంటిని మరిపించి పాఠశాలకే ప్రాధాన్యతను ఇచ్చే విధంగా చదువుతోపాటు క్రీడలు, ఇతర సృజనాత్మక కార్యక్రమాలను ఈ విద్యా విధానంలో అమలు పరుస్తున్నామని వివరించారు. ముఖ్యంగా మంచి చదువుల కోసం హైదరాబాదు వంటి దూర ప్రాంతాలకు వెళ్లే వారికోసం స్థానికంగా జిల్లా కేంద్రంలోనే అలాంటి విద్యా విధానానికి తీసిపడకుండా అనుభవ జ్ఞులైన ఉపాధ్యాయులు, కంప్యూటర్ నిష్ణాతులు, క్రీడా శిక్షకులచే నిర్వహణ జరుగు తుందన్నారు. తమ పిల్లల ఉజ్వల భవిష్యత్తుకు కేఓఎస్ ఐ - 20 ఇక్కడే పునాది వేస్తుందని తెలిపారు. ఇందులో భాగంగా ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించి పాఠశాలను ప్రారంభోత్సవం చేశారు. అదేవిధంగా విద్యార్థులందరికీ, తల్లి దండ్రులకు కేఓఎస్ ఐ - 20 యాజమాన్యం తరపున శుభాభి నందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ చెరుకూరి రాజా, సుభాష్ నగర్ కెఓఎస్ ప్రిన్సిపల్ వస్త్రాల చంద్రశేఖర్, కేఓఎస్ ఐ - 20 వైస్ ప్రిన్సిపల్ భూపాల్ రెడ్డి, అకాడమిక్ ఇన్చార్జ్ సుచరిత, త్రినేత్ర ఇన్చార్జ్ నిరీష్ రెడ్డి, వేణు, సిబ్బంది పాల్గొన్నారు.

# ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి

### రూరల్ ఎమ్మెల్యే తో ఎంప్లాయిస్ జేఏసీ చర్చ



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

నిజామాబాద్ జిల్లాలోని ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ భూపతి రెడ్డితో ఎంప్లాయిస్ జేఏసీ చర్చలు జరిపారు.ఎంప్లాయిస్ జేఏసీ జిల్లా చైర్మన్, టిఎన్జీవో జిల్లా అధ్యక్షుడు నాశెట్టి సుమన్ కుమార్ అధ్యక్షతన నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ రేకులపల్లి భూపతి రెడ్డిని ఆయన క్యాంపు కార్యాలయంలో టీఎన్జీవోస్ ఆధ్వర్యంలో మర్యాదపూర్వకంగా కలిసి ఉద్యోగుల సమస్యలపై చర్చించారు. ఉద్యోగుల సమస్యల విషయంలో సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే సమస్యలను ప్రభుత్వ అధికారులతో సమన్వయపరచుకొని త్వరలో పరిష్కరించెందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చినట్లు ఎంప్లాయిస్ జేఏసీ నాయకులు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేకు టీఎన్జీవోస్ బృందం కృతజ్ఞతలు తెలిపింది. ఈ కార్యక్రమంలో టీఎన్జీవో జిల్లా కార్యదర్శి నేతికుంట శేఖర్, టీఎన్జీవోస్ కేంద్ర కార్యదర్శి పోల శ్రీనివాస్, జిల్లా జాయింట్ సెక్రెటరీ జాఫర్ హుస్సేన్, టిఎన్జీవో నిజామాబాద్ అర్బన్ యూనిట్ అధ్యక్షుడు జాకీర్ హుస్సేన్ పాల్గొన్నారు.

# అంతర్జాతీయ యోగా దినోత్సవం పోస్టర్లను ఆవిష్కరించిన కలెక్టర్



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ కలెక్టరేట్

11వ అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని రూపొందించిన గోడ ప్రతులు, కరపత్రాలను కలెక్టర్ టి. వినయ్ కృష్ణారెడ్డి సోమవారం ఆవిష్కరించారు. ఈ నెల 21న ఉదయం 6.55 గంటల నుంచి 8.30 గంటల వరకు జిల్లా కేంద్రంలోని ఆర్మూర్ రోడ్డులో గల శ్రీరామ గార్డెన్స్ లో సామూహిక యోగ సాధన ప్రదర్శన ఉంటుందని ఈ సందర్భంగా కలెక్టర్ తెలిపారు. జిల్లాలోని యువజన సంఘాలు, మహిళా మండళ్లు, విద్యార్థులు, వ్యాయామ ఉపాధ్యాయులు, ఉద్యోగులు, వ్యాపారస్థులు, క్రీడాకారులు, అన్ని వర్గాల వారు సామూహిక యోగ సాధనలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఆయుష్ విభాగం నోడల్ అధికారి డాక్టర్ జె. గంగాదాసు, వైద్యులు తిరుపతి, వెంకటేష్, డీపీఎం వందన, ఫార్మసిస్ట్ ఎన్. పురుషోత్తం, భిక్షపతి, సిబ్బంది పాల్గొన్నారు.

# గౌడ విద్యార్థులు చదువులో రాణించి ఉన్నత స్థాయిలో స్థిరపడాలి

### గోపా రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ బండి సాయాగౌడ్

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ



గౌడ సామాజిక వర్గానికి చెందిన విద్యార్థులు చదువులో రాణించి ఉన్నత స్థాయిలో స్థిరపడాలని గోపా రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ బండి సాయాగౌడ్ నిజామాబాద్ నగరంలోని న్యూ అంబేద్కర్ భవన్ లో గౌడ అఫీషియల్స్ అండ్ ప్రొఫెషనల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గౌడ విద్యార్థిని విద్యార్థులకు ఎస్ఎస్సి, ఇంటర్మీడియట్ లో ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థులను సన్మానించి జ్ఞాపికలు అందజేసి అభినందించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ బండి సాయా గౌడ్ మాట్లాడుతూ గౌడ సంఘం విద్యార్థులు చదువులో రాణించి ఉన్నత స్థాయిలో స్థిరపడాలని ఆకాంక్షించారు. ఉత్తమంగా చదివి ఆర్థిక పరిస్థితి బాగాలేని పేద విద్యార్థులకు గౌడ సంఘం హాస్టల్లో వసతితో పాటు ఉచిత విద్యకు సహకారం అందిస్తామన్నారు. అనంతరం గోపా రాష్ట్ర ఉపాధ్యక్షుడు, ఎస్ఎస్ఆర్ విద్యా సంస్థల చైర్మన్ డాక్టర్ మారయ్య గౌడ్ మాట్లాడుతూ విద్యార్థులు ఆత్మవిశ్వాసంతో చదువాలని, గౌడ విద్యార్థులు అన్ని రంగాల్లో ముందుకు సాగాలన్నారు. అనేక మంది గౌడ విద్యార్థులకు సహాయ సహకారుల అందించానని, భవిష్యత్తులో గౌడ పేద విద్యార్థులకు ఎలాంటి సహాయ కార్యక్రమాలు అందించడానికి ముందుంటానన్నారు. ఈ కార్యక్రమంలో గౌడ అఫీషియల్స్ అండ్ ప్రొఫెషనల్ అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ గౌడ్, చక్రధర్ గౌడ్, ఎస్ ఎస్ ఆర్ విద్యా సంస్థల చైర్మన్ మారయ్య గౌడ్, సత్య గౌడ్, గోప నిజామాబాద్ జిల్లా జనరల్ సెక్రెటరీ రవీందర్ గౌడ్, వెంకటేష్ గౌడ్, పుట్ట కిషోర్ గౌడ్, విపుల్ గౌడ్, శ్రీనివాస్ గౌడ్, జగన్మోహన్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# మినిస్ట్రీ ఆఫ్ యూత్ అఫైర్స్ ద్వారా గుర్తింపు పొందిన సంఘం మాది

### టైక్వాండో అసోసియేషన్ రాష్ట్ర సంఘం ప్రధాన కార్యదర్శి మీర్ వాహజ్ అలీ

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ స్పోర్ట్స్




మినిస్ట్రీ ఆఫ్ యూత్ అఫైర్స్ స్పోర్ట్స్ తమ టైక్వాండో అసోసియేషన్ కు గుర్తింపును ఇచ్చిందని టైక్వాండో అసోసియేషన్ ఆఫ్ తెలంగాణ రాష్ట్ర సంఘం ప్రధాన కార్యదర్శి మీర్ వాహజ్ అలీ వెల్లడించారు. నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని సుభాష్ నగర్ లో గల డిఎస్ఏ స్విమ్మింగ్ పూల్ ప్రాంగణంలోని హాల్ లో నిజామాబాద్ జిల్లా టైక్వాండో అసోసియేషన్ నూతన కార్యవర్గ ఎన్నిక కు ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిజామాబాద్ జిల్లా నుంచి గత ఐదు సంవత్సరాలుగా ఎంతో మంది క్రీడాకారులను రాష్ట్రస్థాయి పోటీలలో ప్రాతినిధ్యం వహించేందుకు ఎంతో ప్రోత్సహిస్తున్నారని తెలిపారు. అంతేకాకుండా జాతీయస్థాయిలోనూ రాణిస్తున్న జిల్లా తైక్వాండో క్రీడాకారులను అంతర్జాతీయ స్థాయికి ఎదిగేలా, అంతర్జాతీయ స్థాయిలో ప్రాతినిధ్యాలతో పాటు మెడల్స్ సాధించే దిశగా కృషి చేయాలని ఆయన నూతన కార్యవర్గాన్ని సూచించారు. ముఖ్యంగా జిల్లాలలోని గ్రామీణ ప్రాంతాల క్రీడాకారులకు ఎంతో ప్రతిభ నైపుణ్యతలు ఉంటాయని, వారిలోని ప్రతిభ నైపుణ్యతలను గుర్తించి వెలికి తీసి వారిని ప్రయోజకులుగా తీర్చిదిద్దాలన్నారు. టైక్వాండో క్రీడారంగా అభివృద్ధి కోసం తన వంతు సహాయ సహకారాలు ఎల్లవేళలా ఉంటాయని తెలిపారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన జిల్లా టైక్వాండో అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు మహమ్మద్ అజ్మత్ ఖాన్, వినోద్ నాయక్, కోశాధికారి వినోద్ తోపాటు మిగతా కార్యవర్గాన్ని ఆయన ఘనంగా సన్మానించారు. ఎన్నికల అధికారిగా ఫుట్బాల్ కోచ్ గొట్టిపాటి నాగరాజ్, ఒలంపిక్ అసోసియేషన్ పరిశీలకులు అబ్దుల్ ఉమార్, జిల్లా నెట్ బాల్ అసోసియేషన్ అధ్యక్షుడు గొట్టిపాటి వెంకటేశ్వరరావు, నూతన కార్యవర్గ సభ్యులు వాగ్మారే సుభాష్, వినోద్ రెడ్డి, మీసాల ప్రశాంత్ కుమార్, నీరకొండ బుచ్చన్న, మురళి, సంతోష్ పాల్గొన్నారు.

# ఇంటర్మీడియట్ ఫస్టియర్ ఇంప్రూవ్మెంట్లో శ్రీహర్షికి 493 మార్కులు

### అత్యధిక మార్కులు సాధించిన శ్రీహర్షికి సన్మానం

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ విద్యావిభాగం



నిజామాబాద్ పట్టణంలోని ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో ఒకేషనల్ ఆఫీస్ అసిస్టెంట్ షిప్ కోర్సు ఫస్ట్ ఇయర్ ఇంప్రూవ్మెంట్ పరీక్షలలో 500 మార్కులకు గాను అత్యుత్తమ 493 మార్కులు సాధించిన శ్రీహర్షిని జిల్లా ఇంటర్ విద్యా అధికారి తిరుమలపుడి రవికుమార్ సోమవారం తన కార్యాలయంలో సన్మానించారు. శ్రీహర్షిని నీ జిల్లా ఇంటర్ విద్యా అధికారి అభినందిస్తూ సెకండ్ ఇయర్ లోను అత్యధిక మార్కులు సాధించి రాష్ట్ర స్థాయిలో ర్యాంకు సాధించాలని అన్నారు. కళాశాల ప్రిన్సిపాల్ బుదిరాజ్ ను, ఒకేషనల్ ఆఫీస్ అసిస్టెంట్ షిప్ అధ్యాపకులను జిల్లా ఇంటర్ విద్య అధికారి అభినందించారు.

# కలెక్టర్ వినయ్ కృష్ణారెడ్డిని కలిసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ జిల్లా ప్రతినిధి

ఇటీవల నూతనంగా నిజామాబాద్ జిల్లా కలెక్టర్ గా బదిలీపై వచ్చిన టీ.వినయ్ కృష్ణారెడ్డిని రాష్ట్ర సహకార్ యూనియన్ లిమిటెడ్ చైర్మన్ మానాల మోహన్ రెడ్డి,రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహేర్ బిన్ హందాన్ మర్యాదపూర్వకంగా కలిశారు.నూతనంగా కలెక్టర్ గా బాధ్యతలు చేపట్టిన సందర్భంగా కలెక్టర్ కార్యాలయంలో రాష్ట్ర సహకార యూనియన్ లిమిటెడ్ చైర్మన్ మానాల మోహన్ రెడ్డి,రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహేర్ బిన్ హందాన్ మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించారు.వీరితో పాటు రాష్ట్ర ఎన్ ఎస్ యు ఐ ప్రధాన కార్యదర్శి వేణు రాజ్,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు శేఖర్,సిరికొండ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు రవి,జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి గంగారెడ్డి, కౌశిక్ ఉన్నారు.

# రికార్డుల్లో నుంచి మాయమైన సొసైటీ భూమి

### రెవిన్యూ సదస్సులో చైర్మన్ పిర్యాదు...

టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి



ఎడపల్లి సహకార సంఘానికి చెందిన 1.39 ఎకరాల భూమి ఆన్లైన్ రికార్డుల్లో నుంచి మాయమైందని ఆ భూమి సొసైటీ పేరుమీద రికార్డుల్లో తిరిగి చేర్చాలని కోరుతూ ఎడపల్లి సొసైటీ చైర్మన్ పోలమల్కారెడ్డి, నాయకులు, సొసైటీ సిబ్బంది సోమవారం ఎడపల్లి తహసీల్దార్ కు వినతిపత్రం అందజేశారు.సోమవారం మండల కేంద్రంలోని రైతు వేదికలో నిర్వహించిన రెవిన్యూ సదస్సులో అధికారులు రైతుల నుండి రెవిన్యూ సమస్యలు స్వీకరించారు.ఈ సందర్భంగా సొసైటీ చైర్మన్ పోల మల్కారెడ్డి మాట్లాడుతూ... ఎడపల్లి మండల కేంద్రంలోని సరయు ఫంక్షన్ హాల్ ఎదురుగా ఉన్న సొసైటీకి చెందిన 1.39ఎకరాల భూమి రెవిన్యూ రికార్డుల్లో నుండి మాయమైందని,ఇట్టి భూమిని గత 2019-20లో రికార్డుల్లో సరిచేయడం జరిగిందన్నారు.అయితే ఇటీవల భూమికి సంబందించిన పహాణి చూడగా అది సొసైటీ పేరుమీద కనబడడం లేదని అన్నారు.దీనిపై ఎడపల్లిలో నిర్వహించే రెవిన్యూ సదస్సులో దరఖాస్తు చేయడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో ఎడపల్లి మాజీ సర్పంచ్ ఎల్లయ్యయాదవ్,మాజీ సర్పంచ్ పిస్కా గంగప్రసాద్, సొసైటీ సెక్రటరీ రాజారాం,హాభిబ్, రైతులు ఉన్నారు.

# ఇంటర్ సప్లిమెంటరీ ఫలితాలు విడుదల

ఇంటర్ అడ్వాన్స్డ్ సప్లిమెంటరీ ఫలితాలు విడుదలయ్యాయి. ఇంటర్ ప్రథమ, ద్వితీయ సంవత్సరం సప్లిమెంటరీ ఫలితాలను సోమవారం విద్యాశాఖ కార్యదర్శి యోగితా రాణా, ఇంటర్మీడియట్ బోర్డు కార్యదర్శి కృష్ణ ఆదిత్య విడుదల చేశారు. మొదటి సంవత్సరంలో మొత్తం 2,49,358 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా అందులో 1,68,079 మంది(67.4 శాతం) విద్యార్థులు ఉత్తీర్ణులు అయ్యారు. అలాగే ద్వితీయ సంవత్సరంలో 1,35,107 మంది పరీక్షలకు హాజరుకాగా, అందులో 68,665 మంది (50.82 శాతం )విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. ఇంటర్ సప్లిమెంటరీ ఫలితాల కోసం https://tgbie.cgg.gov.in వెబ్సైట్లో చూసుకోవచ్చని అధికారులు తెలిపారు.

# బడిబాటకు శ్రీకారం చుట్టిన స్నేహ సొసైటీ ఫర్ రూరల్ రీ కన్స్ట్రక్షన్

### మానసిక దివ్యాంగుల, అంధుల ప్రత్యేక అవసరాల గుర్తింపు శిబిరం

### వెల్లడించిన స్నేహ సొసైటీ కార్యదర్శి డాక్టర్ సూరి సిద్దయ్య



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

నిజామాబాద్ జిల్లా వ్యాప్తంగా స్నేహ సొసైటీ ఫర్ రూరల్ రీ కన్స్ట్రక్షన్ దివ్యాంగుల పాఠశాలలో మానసిక వికలాంగులు, అందుల ప్రత్యేక అవసరాల గుర్తింపు శిబిరం, బడిబాట కార్యక్రమానికి స్నేహ సొసైటీ దివ్యాంగుల పాఠశాల ఆధ్వర్యంలో బడిబాట కార్యక్రమానికి శ్రీకారం చిట్టిందని స్నేహ సొసైటీ కార్యదర్శి డాక్టర్ సూరి సిద్దయ్య వెల్లడించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అందులు, మానసిక వికలాంగులు అర్హులుగా పేర్కొన్నారు. అదేవిధంగా బుద్ధి మాంద్యం, అందత్వం ఆటిజం అందత్వంతో పాటు మరొక వైకల్యం ఉన్న బాల వికలాంగులు అర్హులుగా వారు పేర్కొన్నారు. అయితే మానసిక దివ్యాంగ విద్యార్థులకు సహాయ పరికరాలు ఉచితంగా ఇవ్వడం, వారి సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళ్లడం, వృత్తి విద్యా కోర్సుల్లో శిక్షణ ఇవ్వడం, ఎలాంటి సమస్యలు ఉన్న పరిష్కార మార్గాలు జిల్లా కలెక్టర్, ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించే దిశగా కృషి చేస్తామన్నారు. ఈ వికలాంగుల బడిబాట కార్యక్రమం ఈనెల 18న బుధవారం ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని న్యూ అంబేద్కర్ భవన్ లో నిర్వహించడం జరుగుతుందని స్నేహ సొసైటీ ప్రిన్సిపాల్ ఎస్. జ్యోతి, వైస్ ప్రిన్సిపాల్ రాజేశ్వరి, స్పెషల్ ఎడ్యుకేటర్ పి. సుజాత తెలిపారు.

టైమ్స్ ఆఫ్ వార్త since 2007
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com



# రైతు నేస్తంతో రైతులకు మరింత చేరువలో ప్రభుత్వం

**9 రోజులలో రైతు భరోసాతో**

**రైతుల ఖాతాలలో నగదు జమ**

**రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి**





టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-

రైతు నేస్తం కార్యక్రమంతో ప్రభుత్వం రైతులకు మరింత చేరువ అవుతుందని రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి తెలిపారు. సోమవారం హైదరాబాద్ లోని రాజేంద్రనగర్లో గల ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం నుండి రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, ఇతర రాష్ట్ర మంత్రులు, పార్లమెంట్ సభ్యులు, శాసనమండలి, శాసనసభ్యులు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, ఇతర ఉన్నతాధికారులతో కలిసి వర్చువల్ విధానంతో రైతు నేస్తం రైతు భరోసా కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ క్రమంలో జిల్లాలోని హాజీపూర్ మండలం ముల్కల్ల గ్రామంలోని రైతువేదికలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, అధికారులు, ప్రజాప్రతినిధులతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి మాట్లాడుతూ రాష్ట్రంలోని 1031 రైతు వేదికలను రైతు నేస్తం కార్యక్రమంతో అనుసంధానం జరిగిందని, ఇందులో భాగంగా వీడియో కాన్ఫరెన్స్ తో ప్రతి మంగళవారం రాష్ట్రంలోని రైతులతో నేరుగా మాట్లాడి, వారి సమస్యలను తెలుసుకోవడంతో పాటు వ్యవసాయ సాగులో అవసరమైన మెళకవలను అందించడం జరుగుతుందని తెలిపారు. రైతులు నేరుగా వ్యవసాయ శాస్త్రవేత్తలతో సమావేశమై వ్యవసాయంలో సాంకేతిక వినియోగంపై అవగాహన కల్పించడం జరిగిందని తెలిపారు. రైతుభరోసా పథకంలో భాగంగా రాష్ట్రంలోని 1 కోటి 49 లక్షల ఎకరాల వ్యవసాయ యోగ్యభూములకు సంబంధించిన 70 లక్షల 11 వేల 984 మంది రైతుల ఖాతాలలో 9 రోజులలో 9 వేల కోట్ల రూపాయలు జమ చేయడం జరుగుతుందని, అర్హులైన రైతులందరికీ ఒకేసారి రైతుభరోసా అందించడం జరుగుతుందని తెలిపారు. ఒక్క సంవత్సరంలో 2 కోట్ల 80 లక్షల మెట్రిక్ టన్నుల వడ్లు పండించి తెలంగాణ రాష్ట్రం దేశంలోనే మొదటి స్థానంలో నిలిచిందని, రైతులు పండించిన సన్నరకం వడ్లు బియ్యంగా మారి నిరుపేదల కడుపు నింపుతున్నాయని అన్నారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఆఖరి గింజ వరకు కొనుగోలు చేయడం జరుగుతుందని తెలిపారు. అన్ని రంగాలను పూర్తి స్థాయిలో అభివృద్ధి చేసి తెలంగాణ రాష్ట్రాన్ని దేశానికి ఆదర్శంగా తీర్చిదిద్దుతామని అన్నారు. జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ, రైతు సంక్షేమం దిశగా ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమాలను జిల్లాలో అధికార యంత్రాంగం, ప్రజాప్రతినిధుల సమన్వయంతో సమర్థవంతంగా నిర్వహిస్తామని తెలిపారు. రైతు నేస్తం తో రైతులకు పంట సాగులో మెళకువలు అందించడం జరుగుతుందని, భూసారానికి అనుగుణంగా సాగు చేయవలసిన పంట వివరాలు తెలుస్తాయని అన్నారు. సౌర విద్యుత్ ఉత్పత్తిపై ప్రభుత్వ నిబంధనల ప్రకారం జిల్లాలో చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి కిషన్, హాజీపూర్ తహశిల్దార్ శ్రీనివాసరావు దేశ్పాండే, మండల వ్యవసాయ అధికారి కృష్ణ, వ్యవసాయ విస్తరణాధికారి మౌనిక, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పయ్యావుల పద్మముని, ఆత్మ చైర్మన్ మురళి, సంచాలకులు కుమార్ యాదవ్, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం చైర్మన్ రామారావు, అభ్యుదయ రైతులు, రైతు ఉత్పత్తిదారుల సంఘం చైర్మన్లు, న్యాయవాదులు, సంబంధిత అధికారులు, రైతులు పాల్గొన్నారు.

## పశు వ్యర్థలతో ఇబ్బందులు



టైమ్స్ ఆఫ్ వార్త-బోధన్

బోధన్ పట్టణంలోని పశు వదశాల వలన రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. పట్టణం లోని ఉద్మీర్ కాలనీ శివారులో ఉన్న పశువదాశాల నుండి వెలువడే వ్యర్థలతో స్థానికం గా పంట పొలాలకు వెళ్లే రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.వధ శాల నుండి వెలువడే వ్యర్థల నిల్వ ఉండడంతో దుర్గంధం వేదజల్లు తుందని రైతులు వాపోతున్నారు. దుర్గంధం తో పొలాలకు వెళ్లే రైతులకు ఇబ్బందులు ఎదురవుతున్నాయని వాపోతున్నారు.అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

## రెవిన్యూ సమస్యల పరిష్కారానికి ప్రత్యేక కౌంటర్



టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి

ఎడపల్లి మండలంలోని ఆయా గ్రామాల్లోని రైతులకున్న భూసమస్యల పరిష్కారానికి ఎడపల్లి మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో ప్రత్యేక కౌంటర్ ను ఏర్పాటు చేస్తున్నట్లు తహసీల్దార్ దత్తాత్రి తెలిపారు.సోమవారం ఎడపల్లిలో రెవిన్యూ సదస్సు నిర్వహించారు.ఈ సందర్భంగా తహసీల్దార్ దత్తాత్రి మాట్లాడుతూ.ఎడపల్లి మండలంలో ఈ నెల 3 నుండి రెవిన్యూ సదస్సులు ప్రారంభమయ్యాయని, రైతులు తమకున్న భూసమస్యలపై రెవెన్యూ సదస్సులలో దరఖాస్తులు సమర్పించారని అన్నారు. అందులో భాగంగా మండల వ్యాప్తంగా 698 దరఖాస్తులు స్వీకరించగా,సోమవారం ఎడపల్లిలో నిర్వహించిన సదస్సులో 149దరఖాస్తులు వచ్చాయన్నారు.అలాగే నేటినుండి ఈ నెల 20వరకు తహసీల్దార్ కార్యాలయంలో రెవిన్యూ సమస్యల దరఖాస్తులు స్వీకరించేందుకు ప్రత్యేక కౌంటర్ ను ఏర్పాటు చేస్తున్నామన్నారు.భూ సమస్యలుండి ఇప్పటివరకు దరఖాస్తులు అందజేయని వారు ఈ ప్రత్యేక కౌంటర్లో సమర్పించాలని కోరారు.

## ఆల్ ఇండియా బంజారా సేవా సంఘ్ నూతన కమిటీల ఏర్పాటు

**మీడియా సమావేశంలో మాజీ ఎంపీపీ కేతావత్ యాదగిరి**



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

ఆల్ ఇండియా బంజారా సేవా సంఘం గ్రామీణ స్థాయిలో విస్తృతంగా బలోపేతం చేయడానికి జిల్లాలో ఈనెల ఆఖరి లోపు గ్రామీణ మండలా స్థాయిలో కమిటీలు ఏర్పాటు చేసేందుకు డివిజన్ల వారీగా ఎన్నికలు నిర్వహించుకోవడానికి, కమిటీలు నిర్మించుకున్నట్లు మాజీ ఎంపీపీ ఆల్ ఇండియా బంజారా సేవా సంఘం జిల్లా నాయకుడు కేతావత్ యాదగిరి వెల్లడించారు. సోమవారం నిజామాబాద్ ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ముందుగా గ్రామీణ మండల స్థాయిలో పూర్తయిన తర్వాత జిల్లా స్థాయిలో నూతన కమిటీ ఎలక్షన్లకు వెళ్లేందుకు ప్రణాళిక సిద్ధం చేస్తున్నట్లు ఆయన తెలిపారు. ఇందుకు బంజారా సోదరులందరూ ఏకటాటిపై ఉండి బంజారా యొక్క సత్తా ఏంటో చాటి చెప్పాలన్నారు. ఈ విలేకరుల సమావేశంలో బాబు రావు నాయక్, లక్ష్మణ్ నాయక్, వెంకట్ రామ్ నాయక్, రవి నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## ఇంట్లో నుండి బంగారు ఆభరణాలు చోరీ..

టైమ్స్ ఆఫ్ వార్త-బోధన్

బోధన్ మండలం రాజీవ్ నగర్ తాండకు చెందిన సారిక ఇంట్లో ఆదివారం రాత్రి బంగారు ఆభరణాలు చోరీ జరిగినట్లు పోలీసులకు ఫిర్యాదు చేశారు.అభ రణాల విలువ ఏడు లక్షల వరకు ఉంటుందని పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదు లో పేర్కొన్నారు.ఓ మహిళ పై అనుమానం ఉండటంతో ఆమెను అదుపు లోకి తీసుకోని విచారిస్తున్నట్లు ఎస్సై మచ్చేందర్ రెడ్డి తెలిపారు.

## మాదకద్రవ్యాలను కలిసికట్టుగా నిర్మూలిద్దాం...



టైమ్స్ ఆఫ్ వార్త-బోధన్

మాదక ద్రవ్యాల నిర్మూలనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని బోధన్ పట్టణ సీఐ వెంకటనారాయణ అన్నారు.పట్టణంలోని కొత్త బస్టాండ్ లో సోమవారం గంజాయి,మాదక ద్రవ్యాల నివారణపై పోలీసులు ప్రయాణికులకు అవగాహన కల్పించారు.మత్తు పదార్థాలు రవాణా చేస్తున్నట్లు తెలిస్తే తమ దృష్టికి తీసుకురావాలని సీఐ కోరారు.ఈ కార్యక్రమంలో ఎస్సై మనోజ్ ఆర్టీసీ సిబ్బంది పాల్గొన్నారు.

## బదిలీపై వెళ్తున్న పోలీస్ సిబ్బందికి సన్మానం



టైమ్స్ ఆఫ్ వార్తు బాన్సువాడ:

బాన్సువాడ నియోజకవర్గం బీర్కూర్ పోలీస్ స్టేషన్ నుండి ఏఎస్ఐ సీతా రాములమ్మ పోలీస్ కానిస్టేబుల్ ప్రవీణ్,ఉమెన్ పి సి మేఘన, ఒక హెూంగార్డ్ శంకరప్ప, బీర్కూరు పోలీస్ స్టేషన్లో వీరికి సోమవారం శాలువతో సన్మానం చేశారు ఈ కార్యక్రమంలో బి ర్కూరు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## విద్యుత్ ఘాతంతో గేదె మృతి..

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:



బాన్సువాడ నియోజకవర్గం బీర్కూర్ మండలం కిష్టాపూర్ గ్రామానికి చెందిన కొట్టే సాయి లు తండ్రి లాలయ్య రైతు గేదె సోమవారం విద్యుత్ ఘాతానికి గురై మృతి చెందింది. రామారావు అనే రైతు పొలంలో ట్రాన్స్ఫార్మర్ కిందికి ఉండడంతో, గేదె మేత మేసుకుంటూ ట్రాన్స్ఫార్మర్ దగ్గరికి వచ్చింది. ట్రాన్స్ఫార్మర్ కరెంటు తీగలు క్రిందికి ఉండడంతో గేదెకు కరెంటు షాక్ కలిగి అక్కడికక్కడే మృతి చెందింది. ఆ గేదె విలువ సుమారు 80000 వేల రూపాయలు ఉంటుందని రైతు తెలిపారు. అధికారులు స్పందించి తమకు ఆర్థిక సహాయం చేసి ఆదుకోవాలని కోరారు.

## నీట్ ఫలితాలలో సత్తా చాటిన నేరాల్ తండా లాభానా విద్యార్థిని



టైమ్స్ ఆఫ్ వార్త -గాంధారి

గాంధారి మండలంలోని నేరల్ తాండకు చెందిన లాభానా ముద్దు బిడ్డ విద్యార్థిని బర్ధ్యాల్ గంగోత్రి నిన్న వెలువడిన నీట్ ఫలితాలలో సత్తా చాటింది. నీట్ పరీక్షలలో ఆల్ ఇండియా జనరల్ లో425 మార్కులు సాధించడం జరిగిందని లాభానా సమాజ్ అధ్యక్షులు తాన్ సింగ్ నాయక్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గాంధారి మండల కేంద్రంలో ఉన్న లక్ష్మమ్మ ఆలయ ప్రాంగణంలో సన్మానించడం జరిగిందని ఆయన తెలిపారు. లాభానా సమాజ్ విద్యార్థిని విద్యార్థులు ఆమె ఆదర్శప్రాయంగా తీసుకొని చదవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో లాభానా సమాజ్ జిల్లా అధ్యక్షులు బంతిలాల్,రాతిరామ్, జగదీష్, ప్రకాష్ నాయక్, దశరథ్ నాయక్, నేరల్ తాండ నాయకులు చందా నాయక్,లాభానా సమాజ్ మండల అధ్యక్షులు గోతి దర్బార్, నేరల్ తాండ గ్రామస్తులు, యువకులు, విద్యార్థిని తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు

## చిన్న పిల్లలకు కంటి వైద్య పరీక్షలు



టైమ్స్ ఆఫ్ వార్త -గాంధారి

గాంధారి మండలం సర్వపూర్ లోని అంగన్వాడీ కేంద్రం లో చిన్న పిల్లలకు కంటి పరీక్షలు నిర్వహించారు.సర్వపూర్ లో 42 మందికి,తిమ్మాపూర్ లో 39 మంది కి వైద్య పరీక్షలు చేసినట్లు ఆప్తాల్మిక్ ఆఫీసర్ హరికిషన్, %=దీూఖ% డాక్టర్ గౌతమి తెలిపారు.దృష్టి లోపం ఉన్న పిల్లలను గుర్తుంచి మందులు పంపిణి చేశామన్నారు.మెల్ల కన్ను లోపం ఉన్న చిన్న పిల్లలను గుర్తించి జిల్లా ఆసుపత్రి రిఫర్ చేసినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమం లో ఫార్మాసిస్ట్ ఎల్లేశం, %ూచీవీ% జయసుధ, అంగన్వాడీ టీచర్, పిల్లలు పాల్గొన్నారు

## పేదోళ్ల సొంతింటి కల నెరవేరిచేందుకు కృషి

**కాంగ్రెస్ నాయకులు..**



టైమ్స్ ఆఫ్ వార్త -గాంధారి

కాంగ్రెస్ ప్రభుత్వం పేదోళ్ల సొంతింటి కల నెరవేర్చేందుకు కృషి చేస్తుందని గాంధారి మండల కాంగ్రెస్ నాయకులు అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. సోమవారం రోజు గాంధారి మండలం మొండి సడక్ లో ఇందిరమ్మ ఇళ్లకు ముగ్గు వేశారు. త్వరగా నిర్మించి లబ్ధి పొందాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు మోహన్ యాదవ్, ప్రవీణ్ గౌడ్,వినోద్ రాథోడ్ రమేష్,యాదవ్ మహబూబ్ మో యిన్ మోహన్ సాయిలు గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణిలో పాల్గొన్న అధికారులు

టైమ్స్ ఆఫ్ వార్త-బిక్కనూర్



భిక్కనూరు లోని తాసిల్దార్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు. మండలంలోని పలు గ్రామాలకు చెందిన ప్రజలు ప్రజావాణి కార్యక్రమానికి తరలివచ్చి పలు సమస్యలపై అధికారులకు ఫిర్యాదు లుచేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రాజ్ కిరణ్ రెడ్డి, ఐకెపి ఎపిఎం శ్రీనివాస్, ఆరోగ్య విస్తీర్ణ అధికారి వెంకటరమణ, టి ఏ రాజు, పాల్గొన్నారు.

## రైతు వేదికల్లో వీడియో కాన్ఫరెన్స్ పరికరాల ప్రారంభంలో పాల్గొన్న అధికారులు...





టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి

తెలంగాణ రాష్ట్రంలో వ్యవసాయ రంగ అభివృద్ధికి, రైతులకు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని అందుబాటు లోకి తీసుకురావడానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న రైతు వేదికల్లో వీడియో కాన్ఫరెన్స్ పరికరాల ప్రారంభోత్సవం సోమవారం ఘనంగా జరిగింది. నిజామాబాద్ జిల్లాలోని ఎడపల్లి మండల కేంద్రంలోని రైతు వేదికలోనూ ఈ కార్యక్రమం ప్రత్యక్ష ప్రసారం ద్వారా అధికారులు, రైతులు, ప్రజాప్రతినిధులు వీక్షించారు. ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా.ఈ పరికరాలను లాంఛనంగా ప్రారం భించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ ఉన్నతాధికారులు, ప్రజా ప్రతినిధులు, మరియు వేలాది మంది రైతులు పాల్గొని ఈ కీలక ఘట్టాన్ని వీక్షించారు.ఎడపల్లి రైతు వేదికలో జరిగిన ఈ కార్య స్థానిక అధికారులు,ప్రజాప్రతినిధులు పెద్ద సంఖ్యలో రైతులు ఉత్సాహంగా పాల్గొన్నారు.

since 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com



# "ప్రశ్నించే గొంతులపై రేవంత్ కత్తి"

**ప్రజల పక్షాన గళమెత్తితే ఇంత కక్ష సాధింపా..?**
**నిన్న కేసీఆర్, నేడు కేటీఆర్‌లను విచారణల పేరుతో వేధిస్తారా..?**
**కాళేశ్వరంపై విచారణ కాంగ్రెస్ కుట్ర**
**ఫార్ములా ఈ రేస్ ఒక బేకార్ కేసు**
**కేసీఆర్, కేటీఆర్ కడిగిన ముత్యంలా ప్రజాక్షేత్రంలో నిలుస్తారు**
**నిఖార్సయిన ఉద్యమకారులను హింస పెడుతున్న కాంగ్రెస్ ధ్వంసం కాక తప్పదు**
**బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే జీవన్ రెడ్డి**

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ జిల్లా ప్రతినిధి



మోసపూరిత పాలనతో ప్రజలను నిలువునా ముంచుతున్న కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ప్రశ్నించే గొంతులపై ఖ్యముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కత్తి పెట్టి హింసిస్తూ ఇందిరమ్మ రాజ్యం అంటేనే అప్రకటిత ఎమర్జెన్సీ అని చాటుతున్నారని బీఆర్ఎస్ నిజామాబాద్ జిల్లా అధ్యక్షుడు, ఆర్మూర్ మాజీ ఎమ్మెల్యే ఆశన్నగారి జీవన్ రెడ్డి మండిపడ్డారు. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ నుఫార్ములా ఈ కారు రేసింగ్ అక్రమ కేసులో మరోసారి ఏసీబీ విచారణకు పిలవడం కాంగ్రెస్ ప్రభుత్వ కక్ష సాధింపుకు పరాకాష్ట అని ఆయన సోమవారం విడుదల చేసిన ఒక ప్రకటనలో ధ్వజమెత్తారు. కాంగ్రెస్ సర్కారు అక్రమ పాలనను ఎండగడుతూ ప్రజల పక్షాన గళమెత్తుతున్న కేటీఆర్ పై ఇంత కక్ష సాధింపా.. అని ఆయన ప్రశ్నించారు. ఎలాంటి అక్రమాలు జరగని విశ్వ విఖ్యాత కాళేశ్వరం ప్రాజెక్టుపై విషం కక్కుతూ తెలంగాణ సాధించిన కేసీఆర్ ను నిన్న, హైదరాబాద్ ఇమేజ్ పెంచడం కోసం చేపట్టిన ఫార్ములా ఈ కారు రేసింగ్ లో ఏదో జరిగిందని ఆధారాలు లేని అభియోగాలతో నేడు కేటీఆర్ లను విచారణల పేరుతో వేధించడం తెలంగాణ ఆత్మగౌరవానికి మాయని మచ్చ అని జీవన్ రెడ్డి ఆందోళన వ్యక్తం చేశారు. మరో వంద అక్రమ కేసులు పెట్టుకో తలవంచం, అరెస్టుల మీద అరెస్టులు చేసుకో భయపడం,కాళేశ్వరం పై విచారణ కాంగ్రెస్ కుట్ర, ఫార్ములా ఈ రేస్ ఒక బేకార్ కేసు, కేసీఆర్, కేటీఆర్ లు కడిగిన ముత్యంలా ప్రజాక్షేత్రంలో నిలుస్తారని ఆయన స్పష్టం చేశారు. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం పోరాడిన కేటీఆర్ నిఖార్సయిన ఉద్యమకారుడన్నారు. తెలంగాణ స్వేచ్ఛ కోసం కదం తొక్కిన పోరు బిడ్డ అని ఆయన పేర్కొన్నారు.ప్రజాక్షేత్రంలో కేటీఆర్ ను మిస్టర్ క్లీన్ గా ఆయన అభివర్ణించారు. కేటీఆర్ ఫార్ములా ఈ కారు రేసింగ్ ఈవెంట్ ద్వారా హైదరాబాద్ బ్రాండ్ ఇమేజ్‌ను అంతర్జాతీయ స్థాయికి చేర్చడానికి ప్రయత్నం చేశారే తప్ప సీఎం రేవంత్ రెడ్డి మాదిరిగా తన సోదరులకు, బావమరుదులకు దోచిపెట్టడానికి కాదని ఆయన అన్నారు. రేవంత్ లాగా ఎమ్మెల్యేలను కొనుగోలు చేయడానికి వెళ్లి పట్టుబడిన నేర చరిత్ర కేటీఆర్ కు లేదన్నారు. కేటీఆర్ అరపైసా అవినీతికి పాల్పడలేదని జీవన్ రెడ్డి చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వం కేటీఆర్ పై ఏదో రకంగా బురదజల్లి తాత్కాలిక ప్రయోజనం పొందాలని చూస్తున్నదని ఆయన మండిపడ్డారు. ఇలాంటి ఎన్ని అక్రమ కేసులు పెట్టినా కాంగ్రెస్ ఆరు గ్యారెంటీలు, 420 హామీల అమలుపై ప్రశ్నిస్తూనే ఉంటామని, సర్కార్ దాష్టీకాలను అడ్డుకుంటామని ఆయన స్పష్టం చేశారు. రేవంత్ రెడ్డి కుట్రల నుంచి కాంగ్రెస్ కబంధ హస్తాల నుంచి తెలంగాణను కాపాడేదాకా పోరాటం చేస్తూనే ఉంటామని స్పష్టం చేశారు. నిఖార్సయిన ఉద్యమకారులను హింస పెడుతున్న కాంగ్రెస్ చివరకు ధ్వంసం కాక తప్పదని జీవన్ రెడ్డి హెచ్చరించారు.

## ముద్దెల్లి గ్రామ కాంగ్రెస్ అధ్యక్షుడిగా సుధాకర్



టైమ్స్ ఆఫ్ వార్త -గాంధారి

గాంధారి మండలంలోని ముద్దేలి గ్రామ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడిగా సుధాకర్ రావు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా ఆయనకు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మొహన్ నాయక్ నియామక పత్రం అందజేసి అభినందించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. గ్రామంలో కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేయాలని కోరారు. ప్రభుత్వ పథకాలను ప్రజలకు అందే విధంగా కృషి చేయాలని సూచించారు.ఈ కార్యక్రమం లో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు,తదితరులు పాల్గొన్నారు

## టీపీసీసీ నూతన స్టేట్ జనరల్ సెక్రెటరీ కలిసిన డేటా రాష్ట్ర అధ్యక్షుడు జంగం శ్రీశైలం

టైమ్స్ ఆఫ్ వార్త -కామారెడ్డి/బిక్కనూర్



ఇటీవల తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా నియమింపబడిన గడ్డం చంద్రశేఖర్ రెడ్డిని, దివ్యాంగ ఉద్యోగ,ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర అధ్యక్షులు జంగం శ్రీశైలం కలిసి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పదవికి వన్నెతెచ్చేలా పనిచేయాలని బడుగు,బలహీన పేద వర్గాల సంక్షేమమే ధ్యేయంగా నిరంతరం ప్రజాక్షేత్రంలో ఉండాలని చంద్రశేఖర్ రెడ్డి గారికి సూచించారు. యువత రాజకీయాల్లోకి వచ్చేలా ఆదర్శంగా ఉండాలని వారు కోరారు. ఇదే సందర్భంలో దివ్యాంగులకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించడంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి సమస్యలు తీసుకుపోవాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో బహుజన టీచర్స్ ఫెడరేషన్ కామారెడ్డి జిల్లా అధ్యక్షులు బొంద రాజ్ కుమార్, ఆల్ ఇండియా అంబేద్కర్ సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ బట్టి బాలరాజు, ప్రతినిధులు కుమార్, నరసన్నపల్లి బాలరాజ్, రాజు తదితరులు పాల్గొన్నారు.

# రైతు నేస్తం కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలి

**రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ భూపతిరెడ్డి**
**ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న కలెక్టర్**

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ జిల్లా ప్రతినిధి





అన్నదాతకు ఆలంబనగా నిలిచేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న రైతు నేస్తం కార్యక్రమాన్ని ప్రతి రైతు సద్వినియోగం చేసుకోవాలని నిజామాబాద్ రూరల్ శాసన సభ్యులు డాక్టర్ ఆర్. భూపతిరెడ్డి సూచించారు. రైతు వేదికలకు వీడియో కాన్ఫరెన్స్ వ్యవస్థను అనుసంధానం చేస్తూ నూతనంగా ఆడియో, విజువల్ వ్యవస్థను అందుబాటులోకి తెచ్చిన వాటిని రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి సోమవారం రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ లోని ఆచార్య జయశంకర్ వ్యవసాయ విశ్వ విద్యాలయం నుంచి వర్చువల్ విధానం ద్వారా ప్రారంభోత్సవం చేశారు. అదేవిధంగా రైతు భరోసా కింద రైతుల ఖాతాలలో మలి విడత నగదు బదిలీకి సీ.ఎం లాంఛనంగా శ్రీకారం చుట్టారు. తొమ్మిది రోజులలో రైతుల బ్యాంకు ఖాతాల్లో రూ. 9 వేల కోట్లు జమ చేస్తామని ముఖ్యమంత్రి వెల్లడించారు. నిజామాబాద్ జిల్లా జక్రాన్ పల్లి మండలం అర్గుల్ రైతు వేదిక నుంచి రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ ఆర్. భూపతి రెడ్డి, కలెక్టర్ టి. వినయ్ కృష్ణారెడ్డి, ఇతర వ్యవసాయ, అనుబంధ శాఖల అధికారులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమం ద్వారా ముఖ్యమంత్రితో పాటు ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, పొన్నం ప్రభాకర్, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణా రావు తదితరుల సందేశాలను, ఆదర్శ రైతుల అనుభవాలను వీడియో కాన్ఫరెన్స్ ద్వారా స్థానిక రైతులతో కలిసి వీక్షించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే భూపతిరెడ్డి స్థానిక రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ., ఆధునిక సాంకేతికతను సాగు రంగానికి అనుసంధానం చేస్తూ, రైతుల సమస్యలను సత్వరమే పరిష్కరించాలనే ఉద్దేశ్యంతో ప్రభుత్వం రైతు నేస్తం కార్యక్రమాన్ని చేపట్టిందని, సాగు రంగంలో ఇది సరికొత్త విప్లవానికి ఇది నాందిగా నిలుస్తుందని అన్నారు. తొలివిడతగా 110 రైతు వేదికలకు వీడియో కాన్ఫరెన్స్ వ్యవస్థను సమకూర్చడం జరిగిందని, ప్రస్తుతం రాష్ట్ర వ్యాప్తంగా గల 2600 రైతు వేదికలకు దీనిని విస్తరించారని తెలిపారు. జిల్లాలో తొలి విడతలో 31 రైతు వేదికలో వీడియో కాన్ఫరెన్స్ వసతి ఉండగా, ప్రస్తుతం కొత్తగా మరో 49 రైతు వేదికలలో ఈ విధానం అందుబాటులోకి వచ్చిందని వివరించారు. వీటి ద్వారా రైతులు ప్రతి మంగళవారం నిష్ణాతులైన వ్యవసాయ శాస్త్రవేత్తలు, అధికారులను సంప్రదించి తమ సమస్యలను వారి దృష్టికి తెచ్చి పరిష్కరించుకునే వెసులుబాటు ఏర్పడిందని అన్నారు. ప్రధానంగా పంటల సాగుకు అయ్యే పెట్టుబడిని తగ్గించుకోవడం, నూతన వంగడాల తయారీ, అధిక దిగుబడులను సాధించేందుకు పాటించాల్సిన పద్ధతులపై సలహాలు, సూచనలు, మెళకువలు తెలుసుకునేందుకు రైతు నేస్తం ఎంతగానో దోహదపడుతుందని సూచించారు. నేటి పరిస్థితుల్లో రైతులు సేంద్రీయ వ్యవసాయం, పంట మార్పిడిపై ప్రత్యేక దృష్టిని కేంద్రీకరించాల్సిన ఆవశ్యకత ఉందన్నారు. రైతాంగాన్ని ఆదుకోవాలనే సంకల్పంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రజా ప్రభుత్వం రూ. 21వేల కోట్ల రుణ మాఫీ చేసిందని గుర్తు చేశారు. ఇందులో భాగంగా నిజామాబాద్ జిల్లా రైతాంగానికి రూ. 755.29 కోట్ల మేర లబ్ధి చేకూరగా, అందులో అత్యధికంగా తాను ప్రాతినిధ్యం వహిస్తున్న నిజామాబాద్ రూరల్ నియోజకవర్గం రైతులకు రూ. 205 కోట్ల లబ్ధి చేకూరిందని హర్షం వెలిబుచ్చారు. రుణమాఫీ ద్వారా జిల్లాలో 25 లక్షల మంది రైతులు ప్రయోజనం పొందారని అన్నారు. సన్నాలకు బోనస్ చెల్లింపుల్లోనూ నిజామాబాద్ జిల్లా రైతాంగానికి రాష్ట్రంలోనే అత్యధికంగా రూ. 1158.63 కోట్ల చెల్లింపులు జరిగాయని అన్నారు. ఇటీవలే సేకరించిన రబీ ధాన్యానికి సంబంధించి కూడా త్వరలోనే ప్రభుత్వం రైతుల ఖాతాలలో బోనస్ జమ చేస్తుందని భరోసా కల్పించారు. ప్రభుత్వం అందిస్తున్న తోడ్పాటును సద్వినియోగం చేసుకుని ప్రతి రైతు ఆర్థికాభివృద్ధి సాధించాలని ఎమ్మెల్యే ఆకాంక్షించారు. తక్కువ విస్తీర్ణంలో, తక్కువ పెట్టుబడితో ఆధునిక సాగు విధానాలను అధిక దిగుబడులు సాధించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్మూర్ ఆర్డీఓ రాజా గౌడ్, జిల్లా వ్యవసాయ అధికారి వీరాస్వామి, ఐడీసీఎంఎస్ మాజీ చైర్మన్ ముని పల్లి సాయిరెడ్డి, శేఖర్ గౌడ్, సొసైటీల చైర్మన్ లు, వ్యవసాయ,అనుబంధ శాఖల అధికారులు,ఆదర్శ రైతులు పాల్గొన్నారు.

## బాన్సువాడ మెయిన్ రోడ్ డ్రైనేజీ పనులను పరిశీలించిన మాజీ ఎంపీపీ మహ్మద్ ఎజాజ్




టైమ్స్ ఆఫ్ వార్తు బాన్సువాడ:

బాన్సువాడ పట్టణ కేంద్రంలోని ఎస్బిఐ వద్ద జరుగుతున్న డ్రైనేజీ పనులను మున్సిపల్ కమిషనర్ శ్రీ హరి రాజు తో కలిసి సోమవారం పర్యవేక్షిస్తున్నా మాజీ ఎం. పి. పి. సీనియర్ నాయకులు మొహమ్మద్ ఏజాజ్ .ఈ సందర్భంగా వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున డ్రైనేజీ పనులు త్వరిగతిన పూర్తి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో నార్ల ఉదయ్ కుమార్ గుప్తా, సయ్యద్ ఇలియాస్ అలీ , శివ కుమార్ , తదితరులు, పాల్గొన్నారు .

## ప్రగతి నగర్ 1 సంక్షేమ సంఘం ఎన్నికలలో మాచర్ల విష్ణు ఘనవిజయం

**బస్తీ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తా...**
**ఓటర్లకు కృతజ్ఞతలు తెలిపిన మాచర్ల విష్ణు**




టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి

శేరిలింగంపల్లి నియోజక వర్గం, కూకట్ పల్లి డివిజన్ పరిధిలో గల ప్రగతి నగర్ 1 సంక్షేమ సంఘం ఎన్నికలు ఆక్స్ఫర్డ్ గ్రామర్ హై స్కూల్ లో సోమవారం ఉత్కంఠ భరితంగా జరిగాయి. సంక్షేమ సంఘం ఎన్నికలలో అధ్యక్ష పదవికి మాచర్ల విష్ణు, మండల సువర్ణ, కవిత లు పోటీ చేశారు. బస్తీలో మొత్తం 161 పోలయ్యాయి. మాచర్ల విష్ణుకు 95 ఓట్లు, కవితకు 40 ఓట్లు, మండల సువర్ణకు 26 ఓట్లు పడ్డాయి. మాచర్ల విష్ణు కవితపై 55 ఓట్ల మెజారిటీతో గెలుపొందారు. అనంతరం మాచర్ల విష్ణు ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ప్రగతి నగర్ 1లోగల ఇంటి యజమానులు నన్ను నమ్మి ఓటు వేసినందుకు వారి నమ్మకాన్ని వమ్ము చేయకుండా ప్రగతి నగర్ ను అభివృద్ధి పథంలో నడిపించేందుకు తన శాయశక్తుల కృషి చేస్తానని అన్నారు.నన్ను గెలిపించిన ఇంటి యజమానులందరికీ కృతజ్ఞతలు తెలిపారు. బస్తీలో ఏ చిన్న సమస్య ఉన్న తన దృష్టికి తీసుకువస్తే సంబంధిత అధికారులతో మాట్లాడి అట్టి సమస్యను సత్వరమే పరిష్కరించేందుకు కృషి చేస్తానని అన్నారు. ఎల్లప్పుడూ ప్రజలతో మమేకమై ఉంటూ బస్తీ సమస్యలు తెలుసుకుంటానని అన్నారు. అనంతరం కోశాధికారిగా రొక్కం శంకర్ రావు, ప్రధాన కార్యదర్శిగా లద్ది పీర్ల రఘు గౌడ్ లను నియమించారు. ఈ కార్యక్రమంలో ఎలక్షన్ కమిటీ చైర్మన్ ఎల్ దిలీప్ గౌడ్, ఎలక్షన్ కమిటీ సభ్యులు బిక్షపతి, పవన్ కుమార్, నాగేందర్, వీరేశం, శ్రీరాములు, వెంకటేష్, శ్రీనివాస్, వాణి, అనిత, బ్రహ్మం, బాలరాజు, కాలనీ ఇంటి యజమానులు, తదితరులు పాల్గొన్నారు...

## కేటీఆర్‌కు సంఘీభావం తెలిపిన ఎమ్మెల్యే కృష్ణా రావు..

**భారీగా తరలి వెళ్లిన కూకట్ పల్లి బిఆర్ఎస్ నాయకులు..**
**కాంగ్రెస్ ప్రభుత్వం అసత్య ఆరోపణలు చేస్తూ తప్పుడు కేసులు పెట్టి కేటీఆర్ ను ఇబ్బంది పెట్టాలని చూస్తుంది.. కృష్ణా రావు**



టైమ్స్ ఆఫ్ వార్త- కూకట్ పల్లి

ఫార్ములా ఈ రేస్ కేసులో మాజీ మంత్రి కేటీఆర్.. ఏసీబీ విచారణ సందర్భంగా కూకట్పల్లి నియోజకవర్గం నుంచి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు , నియోజకవర్గ కార్పొరేటర్లు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు ,కార్యకర్తలు మహిళా నాయకులు పెద్ద ఎత్తున తరలి వెళ్లి సంఘీభావం తెలిపారు. ముందుగా తెలంగాణ భవన వద్దకు చేరుకుని.. అనంతరం ఏసీబీ కార్యాలయం వద్ద తమ సంఘీభావం తెలిపారు .ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, మాట్లాడుతూ ప్రజలకు చేసేది ఏమీ లేకుండా కాంగ్రెస్ ప్రభుత్వం అసత్య ఆరోపణలు చేస్తూ తప్పుడు కేసులు పెట్టి మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్, మాజీ మంత్రి కేటీఆర్ ను ఇబ్బంది పెట్టాలని చూస్తున్నారని.. కానీ ధర్మం ఎప్పటికైనా నిలుస్తుందని ఆనాడు తెలంగాణ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించి దేశంలోనే ఆదర్శ రాష్ట్రంగా తీర్చిదిద్దిన ఘనత కెసిఆర్, కేటీఆర్ కే దక్కుతుందని కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి సంవత్సర కాలంలోనే హైదరాబాద్, తెలంగాణ బ్రాండ్ ఇమేజ్ ఏ మేరకు తీసుకు వచ్చిందో ప్రజలే గమనిస్తున్నారని అన్నారు.. ఇకనైనా పరిపాలనపై దృష్టి పెట్టి ప్రజలకు అందించాల్సిన సంక్షేమ పథకాలు , మౌలిక సదుపాయాలు అందించాలని సూచించారు .కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత అన్ని రంగాలు తెలంగాణలో కుదేలు అయిపోయాయని.. వ్యాపారాలు లేక చిరు వ్యాపారుల నుంచి రియల్ ఎస్టేట్ వ్యాపారులు కూడా కన్నీరు మున్నీరవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మళ్లీ కెసిఆర్ రావాలని ప్రజలు కోరుకుంటున్నారని ఆయన అన్నారు...

## ఘనంగా మాజీ ఎమ్మెల్యే మెచ్చా జన్మదిన వేడుకలు

**- భారీ సంఖ్యలో పాల్గొన్న బిఆర్ఎస్ నాయకులు అభిమానులు**




టైమ్స్ ఆఫ్ వార్త చంద్రుగొండ

అశ్వారావుపేట మాజీ శాసనసభ్యులు మెచ్చా నాగేశ్వరరావు జన్మదిన వేడుకలు చంద్రుగొండ మండల బిఆర్ఎస్ పార్టీ ఆద్వర్యంలో ఘనంగా నిర్వహించారు. సోమవారం చంద్రుగొండ మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన జన్మదిన వేడుకల్లో బిఆర్ఎస్ పార్టీ ముఖ్య అభిమానులు, భారీ సంఖ్యలో పాల్గొని కేక్ కట్ చేసి మెచ్చా నాగేశ్వరరావుకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.అశ్వారావుపేట నియోజకవర్గం అభివృద్ధి ప్రదాతగా మెచ్చా నాగేశ్వరరావుకు మంచి పేరు వచ్చిందన్నారు.అలాగే రాష్ట్రంలోనే మచ్చలేని నాయకుడిగా మెచ్చ నాగేశ్వరరావు నిలిచారన్నారు. అప్పటి ముఖ్యమంత్రి కేసీఆర్ సహకారంతో నియోజకవర్గ వ్యాప్తంగా సీసీ రోడ్లు, సైడ్ డ్రైనేజీలు, సెంట్రల్ లైటింగ్, అర్హత కలిగిన వారందరికీ ప్రభుత్వ పథకాలు అందించి అందరి మన్నలలో అందుకున్నారు. మరెన్నో జన్మదిన వేడుకలు జరుపుకొని రాబోయే రోజుల్లో మరెన్నో ఉన్నత పదవులు అలంకరించి ప్రజలకు మరింత సేవ చేసే విధంగా ఆ భగవంతుడు ఆయురారోగ్యాలు ప్రసాదించాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్ష కార్యదర్శులు దారా వెంకటేశ్వరరావు, సంగొండి రాఘవులు, మాజీ జెడ్పిటిసి కొడగండ్ల వెంకటరెడ్డి, గుంపెన సొసైటీ వైస్ చైర్మన్ నల్లమోతు వెంకటనారాయణ, మండల ఉపాధ్యక్షులు సత్తి నాగేశ్వరరావు, చిన్న పిచ్చయ్య, భూపతి శ్రీనివాసరావు, మండల రైతు సానా సమితి మాజీ సభ్యులు నరుకుల్ల వాసు, చంద్రుగొండ గ్రామ శాఖ అధ్యక్షులు సూర వెంకటేశ్వర్లు,ఎస్టీ సెల్ అధ్యక్ష కార్యదర్శులు పాండ్ల అంజన్ రావు, కేలోతు శ్రీనివాస్ నాయక్, బీరకాయల వెంకటేశ్వర్లు, గఫార్, జిల్లా యువజన నాయకులు శ్రావణ్, మండల యువజన ప్రధాన కార్యదర్శి పోశం హనుమంతురావు, మండల యువజన నాయకులు సయ్యద్ యాకూబ్, మహ్మద్ చోటు, సానిక మల్లేష్, అశోక్, ముఖ్య నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

since: 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com
జనరల్ న్యూస్
GENERAL NEWS
మంగళవారం,
17-06-2025



# కులాంతర ప్రేమే వారికి శాపమై..

## సమాజాన్ని ఎదిరించలేక తనవులు చాలించిన కులాంతర ప్రేమికులు

**పాఠశాల నుండి ఇంటర్ వరకు ఒకే చోట చదువు..**
**కులాలు వేరైనా పక్క పక్కనే ఇరు కుటుంబాల జీవనం..**
**వినయ్ కుమార్.. శృతిల స్నేహం ప్రేమగా మారింది**
**ఇరువురు పెళ్లి బంధంలో జీవించాలనుకున్నారు**
**తల్లిదండ్రులకు శోకసముద్రంలో ఉంచారు**

టైమ్స్ ఆఫ్ వార్త - యాదాద్రి

కు గ్రామానికి చెందిన ఇరువురు చిన్ననాటి నుండి ఒకే చోట ఇంటర్ వరకు చదువుకున్నారు. వారి స్నేహం కాస్త ప్రేమగా మారడంతో వారిరువురు పెళ్లి చేసుకుని జీవితాంతం సుఖమయ జీవితం గడపాలని కోరుకున్నారు. విధి వారి కలలను సహకారం చేయకుండా కులాంతర వివాహాన్ని అమ్మాయి తల్లిదండ్రులు కోకపోవడంతో వారు స్వర్ణ గిరి వెంకటేశ్వర స్వామి సన్నిధిలో రైలు కిందపడి తనువులు చాలించిన హృదయ విధారక సంఘటన వివరాలు ఈ విధంగా ఉన్నాయి. యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి రైల్వే అధికారి కృష్ణారావు తెలిపిన వివరాల ప్రకారం జనగామ జిల్లా స్టేషన్ ఘన్పూర్ మండలం నెమలికొండ గ్రామానికి చెందిన వినయ్ (కురుమ యాదవ్) 25, శృతి (రజక) 23, వీరు ఎవరు చిన్ననాటి స్నేహితులు, ఇంటర్ వరకు ఒకే చోట విద్యనభ్యసించారు, ఇంటర్ అనంతరం శృతి బిటెక్ డిగ్రీ పొందిన అనంతరం ఇటీవల విప్రో సంస్థలు సాఫ్ట్వేర్ ఇంజనీర్ గా చేరింది. వినయ్ కుమార్ ప్రైవేట్ ఉద్యోగం చేస్తూ జీవనం గడుపుతున్నారు. రజక కులానికి చెందిన శృతి తల్లిదండ్రులు తన కూతురి వివాహ చేసేందుకు ప్రయత్నాలు


వినయ్ కుమార్ యాదవ్


శృతి

మొదలుపెట్టారు. సంబంధాలు వస్తున్నప్పటికీ శృతి అంగీకరించడంతో వారి కుటుంబ సభ్యులకు అనుమానం వచ్చి తన కూతురు శ్రుతితో నీవు ఎవరికైనా ప్రేమిస్తున్నావా అని నిలదీశారు. అదేం లేదంటూ శృతి అనటం, ఒకవేళ కులాంతర ప్రేమ వ్యవహారం తమ దృష్టికి వస్తే తామరం ఏదో ఒక నిర్ణయానికి రావాల్సి వస్తుందని తన కూతురితో తెలిపినట్లు తెలిసింది. శృతి ప్రేమిస్తున్న ప్రేమికుడు వినయ్ కుమార్ (కురుమ యాదవ్) కుటుంబానికి చెందిన యువకుడు కావడంతో, వారు శృతి కుటుంబ సభ్యులకు తమ ప్రేమ విహారం తెలిపి పెళ్లికి ఒప్పించడంలో విఫలమైనట్లు సమాచారం. అయితే గత నాలుగు రోజులకు ద్విచక్ర వాహనంపై ఇల్లు వదిలి వెళ్ళిపోయినారు ఇతర ప్రాంతాలలో ఉండి ఆదివారం భువనగిరి పట్టణ శివారులోని స్వర్ణ గిరి వెంకటేశ్వరరావు ఆలయాన్ని చేరుకున్నారు. స్వామి వారి దర్శనం చేసుకున్నానంతరం రాత్రి అనంతరం రైల్వే బ్రిడ్జి కిందికి చేరుకున్నారు. సుమారు 8... 9 గంటల రాత్రి సికింద్రాబాద్ నుండి విశాఖపట్నం వెళ్లే రైలు కిందపడి ఇరువురు ఆత్మహత్యకు పాల్పడ్డారు. స్థానికుల ద్వారా ఈ విషయం తెలుసుకున్న భువనగిరి రైల్వే పోలీసులు సంఘటన స్థలాన్ని చేరుకొని వారి శవాల దగ్గర పడి ఉన్న ఆధార్ కార్డు ఆధారంగా స్టేషన్ ఘన్ పూర్ మండలం నెమలి కాల్వ గ్రామానికి చెందిన శృతి, వినయ్ కుమార్ కుటుంబ సభ్యులకు భువనగిరి రైల్వే పోలీసులు సమాచారం అందించారు. శవాలను ఏరియా ఆసుపత్రికి తరలించారు. సోమవారం భువనగిరి ఏరియా ఆసుపత్రిలో వారి సేవలను పోస్టుమార్టం నిర్వహించి తల్లిదండ్రుల గొప్ప చెప్పారు. ఇరు కుటుంబాల తల్లిదండ్రులు కన్నీరు బంధువులుగా విలువ సాగారు. సాఫ్ట్వేర్ ఉద్యోగం చేస్తున్న శృతి తన ప్రేమ వ్యవహారాన్ని తల్లిదండ్రులతో దాయడం, కురుమ యాదవ కులానికి చెందిన వినయ్ కుమార్ తన తల్లిదండ్రులకు తెరపి పక్కనే ఉన్న శ్రుతి తల్లిదండ్రులకు పించటంలో విఫ్లమయ్యారని తొందరపాటు నిర్ణయాలు తీసుకొని తనువులు చాలించారని ఆవేదన వ్యక్తపరుస్తున్నారు. ఉన్నత విద్యను అభ్యసించిన వారు సైతం ప్రేమ పేరుతో అనాలోచిత నిర్ణయాలతో ఆత్మహత్యలు పాల్పడడం సమస్యల పరిష్కారం కాదని అక్కడికి వచ్చిన వారందరూ ఇది రాయబడ్డారు. భువనగిరి రైల్వే పోలీసుల కేసు నమోదు చేసుకుని విచారిస్తున్నారు.

# రైతులకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వం



టైమ్స్ ఆఫ్ వార్త -భిక్కనూర్

రైతులకు ప్రభుత్వం అండగా నిస్తుందని కామారెడ్డి జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మద్ది చంద్రకాంత్ రెడ్డి అన్నారు. సోమవారం భిక్కనూరులోని రైతు వేదికలో జరిగిన రెవెన్యూ సదస్సులో ఆయన పాల్గొని మాట్లాడారు. భూములకు సంబంధించిన ఎలాంటి సమస్యలుఉన్న రెవెన్యూ సదస్సులో దరఖాస్తు చేసుకోవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ సునీత పాల్గొన్నారు. నాయకులు నరసింహారెడ్డి, సుదర్శన్, బిక్నూర్ మండల్ కాంగ్రెస్ పార్టీ యూత్ అధ్యక్షులు శ్రీరామ్ వెంకటేశ్,లింబాద్రి,కాంగ్రెస్ పార్టీనాయకులు పాల్గొన్నారు.

# సిపిఐ నూతన సారధులుగా దూసరి,అబ్బూరి



టైమ్స్ ఆఫ్ వార్త చింతకాని

చింతకాని మండల నూతన కార్యదర్శిగా దూసరి గోపాలరావు,సహాయ కార్యదర్శులుగా అబ్బూరి మహేష్, మార్గం శ్రీనుతో పాటు 48 మందితో నూతన కమిటీ ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

# ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులు ప్రారంభం..!



మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి టైమ్స్ ఆఫ్ వార్త

చిన్నగూడూరు మండలం ఉగ్గంపల్లి గ్రామంలో ప్రజా పాలనలో భాగంగా డోర్నకల్ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ జాటోత్ రామచంద్రనాయక్ ఆదేశాల మేరకు ఇందిరమ్మ ఇల్లు మంజూరైన లబ్ధిదారులతో కలిసి అధికారులు సోమవారం ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలకు ముగ్గులు పోసి పనులు ప్రారంభించారు. మండలంలోని ఉగ్గంపల్లి గ్రామానికి చెందిన లబ్ధిదారులు కంచనపల్లి ఆదమ్మ ఇంటి నిర్మాణానికి అధికారులు ముగ్గు పోసి నిర్మాణ విధానాన్ని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు భర్తపురం యాకయ్య, మంచ్చ తండా గ్రామ పార్టీ అధ్యక్షులు డి.ఎస్ నాగ్య నాయక్, ఉపాధ్యక్షులు మేఘ్య నాయక్, గ్రామ కార్యదర్శి రాము, మాజీ సర్పంచ్ మంజుల రాములు, కంచనపెల్లి బిక్షం, దారమల్లు వెంకన్న, దారమల్లు లెనిన్, భర్తపురం శ్రవణ్, శ్రీను, సైదులు తదితరులు పాల్గొన్నారు.

# రైతే రాజు.. ఆ దిశగానే ప్రజాపాలన

మొదటి పేజీ తరువాయి

రూ.9 వేల కోట్ల రైతు భరోసా అందించేందుకే ఇక్కడికి వచ్చామన్నారు. రైతులు ఆత్మహత్యలు చేసుకునే పరిస్థితి నుంచి ఆత్మ గౌరవంతో బతికే పరిస్థితి కల్పించామన్నారు. ఈ విషయంపై ఏ గ్రామంలోనైనా చర్చకు సిద్ధమని సవాల్ విసిరారు. ప్రజల, రైతుల, నిరుద్యోగుల చావుల పునాదులపై అధికారంలోకి రావాలని ప్రతిపక్షం దురాలోచన చేస్తోందన్నారు. భార్యాభర్తలు మాట్లాడుకున్నా ఫోన్ ట్యాపింగ్ చేసిన పరిస్థితి గత ప్రభుత్వంలో ఉండేదన్నారు. ప్రజా ప్రభుత్వంలో ప్రజలకు స్వేచ్ఛ కల్పించామన్నారు. ప్రజలకు కావాల్సింది ఇదే కదా అని అన్నారు. ఎవరెన్ని ధర్నాలు చేసినా, బట్టలు చించుకున్నా పదేండ్లు కాంగ్రెస్ ప్రభుత్వమే ఉంటుందని ధీమా వ్యక్తం చేశారు. 'మీ పని చేసిపెట్టే బాధ్యత నాది.. మీరు వారి పని పట్టండి' అని సీఎం రైతులకు పిలుపునిచ్చారు. అనంతరం వానాకాలం సీజన్ పంట సాగు పెట్టుబడి సాయంలో భాగంగా రాష్ట్ర ఆర్థికశాఖ కార్యదర్శి సుల్తానీయ ఆధ్వర్యంలో సీఎం బటన్ నొక్కి రైతు భరోసాను ప్రారంభించారు. 7 రోజుల్లో రైతుల ఖాతాల్లో రైతు భరోసా జమ కానుందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క తెలిపారు. ఈ కార్యక్రమంలో మంత్రులు, ఎమ్మెల్యేలు, మార్కెటింగ్ కమిటీ చైర్మెన్లు, ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

రైతులతో సీఎం మాటా ముచ్చట : నల్లగొండ జిల్లా చింతపల్లి మండలం నుంచి రానమ్మ, ఖమ్మం జిల్లా నేలకొండపల్లి నుంచి రామకృష్ణ, భద్రాద్రి కొత్తగూడం నుంచి బాలు వీడియో కాన్ఫరెన్స్లో సీఎంతో మాట్లాడారు. రంగారెడ్డి జిల్లా యాచారం మండల చౌదరపల్లి గ్రామానికి చెందిన వెంకటరామయ్య దంపతులు నేరుగా సీఎంతో ముచ్చటించారు. వెంకటరామయ్య మాట్లాడుతూ.. 'మూడెకరాల్లో వ్యవసాయం చేస్తున్న సారూ. మాది కరువు ప్రాంతం.. 700 నుంచి 800 అడుగుల బోర్లు వేస్తే ఇంచు నీళ్లు వస్తాయి. కూర గాయలు పండిస్తున్నా.. ఎకరంలో ఆలుగడ్డ సాగుకు రూ.40 వేలు పెట్టు బడి పెడితే.. రూ. లక్ష ఆదాయం వచ్చింది. మాకు డ్రిప్ అవకాశం కల్పిం చండి.. కూలీ రేట్లు పెరిగినవి సారూ వ్యవసాయ పనిముట్లు ఇప్పిస్తే.. భార్యాభర్తలం కష్టపడుతాం సారూ.." అని సీఎంను కోరారు. దీనికి స్పందించిన సీఎం 'మీరు నేటి తరానికి ఆదర్శం కావాలి.. మీరు మాకందరికీ అర్థం అయ్యేలా స్పష్టంగా సూటిగా మాట్లాడారు.. మిమ్మల్ని చూసి నాతోపాటు.. మా మంత్రి వర్గం కూడా నేర్చుకోవాలి. మీలాంటి ఆదర్శవంతమైన రైతులను తయారు చేయడంలో మీరు కొంత బాధ్యత తీసుకోవాలి' అని ఆ రైతుకు సీఎం సూచించారు. 'మా తాతల కాలంలో పండించిన సజ్జలు, జొన్నలు, కొర్రలు, రాగులే.. ఇప్పుడు మిల్లేట్స్ పేరుతో కొనుగోలు చేస్తున్నారు. జొన్న రొట్టె తిని.. ఎవరి పని వారు చేసుకుంటే జిమ్ములెందుకని' విద్యార్థులనుద్దేశించి ఈ సందర్భంగా సీఎం వ్యాఖ్యలు చేశారు.

# ధర్మారంలో దారుణం..

## తండ్రిని రోకలిబండతో కొట్టి చంపిన కుమార్తె

టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి / నవీపేట్





నిజామాబాద్ జిల్లా, నవీపేట్ మండలం, ధర్మారం గ్రామంలో కన్న కూతురే తండ్రిని అత్యంత దారుణంగా హత్య చేసిన ఘటన సంచలనం సృష్టించింది. కుటుంబ కలహాల కారణంగా ఈ ఘోరం జరిగినట్లు పోలీసులు తెలిపారు.ధర్మారం గ్రామానికి చెందిన 55 ఏళ్ల పుల్లెపు నరసయ్యను ఆయన కుమార్తె మమత ఏ వర్షిణి రోకలిబండతో తలపై బలంగా బాదడంతో నరసయ్య అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయాడు. తండ్రీకూతుళ్ల మధ్య జరిగిన తీవ్ర వాగ్వాదమే ఈ ఘాతుకానికి దారితీసినట్లు ప్రాథమిక దర్యాప్తులో వెల్లడైంది.ఈ దాడి జరిగిన వెంటనే,నిందితురాలు మమత స్వయంగా పోలీసు స్టేషన్లో లొంగిపోయింది. సమాచారం అందుకున్న పోలీసులు వెంటనే సంఘటనా స్థలానికి చేరుకున్నారు.నిజామాబాద్ ఏసీపీ రాజ వెంకట్ రెడ్డి ఘటనా స్థలాన్ని పరిశీలించి, కేసు దర్యాప్తును ముమ్మరం చేశారు.మృతుడు నరసయ్య మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి,పూర్తి స్థాయిలో దర్యాప్తు చేస్తున్నారు.

# మంత్రి డాక్టర్ గడ్డం వివేక్ని కలిసిన బాన్సువాడ డివిజన్ అంబేద్కర్ సంఘం నాయకులు




టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:

హైదరాబాద్ సోమాజిగూడ లో తెలంగాణ రాష్ట్ర మంత్రివర్గంలో చోటుదక్కి రాష్ట్ర కార్మిక ఉపాధి కల్పన మైనింగ్ శాఖ మంత్రివర్యులుగా నియామకమైన సందర్భంగా డాక్టర్ గడ్డం వివేక్ వెంకటస్వామి ని సోమవారం మర్యాదపూర్వకంగా కలసి శాల్వ తో సన్మానం చేసి ఫోటో ఫ్రేమ్ ని జ్ఞాపకగా ఇచ్చిన జాతీయ మాల మహానాడుఅధ్యక్షులు జి. చెన్నయ్య, కామారెడ్డి జిల్లా అంబేద్కర్ సంఘం జిల్లా ఉపాధ్యక్షులు గైని రవి, బాన్స్ వాడ డివిజన్ అంబేద్కర్ సంగం ఉపాధ్యక్షులు మన్నె చిన్న సాయిలు, బోర్లం మాలమహానాడు అధ్యక్షులు డాక్టర్ బేగరి సాయిలు, సంఘ సభ్యులు మన్నె సురేష్, బోర్లం మాలమహానాడు క్యాషియర్ పోతురాజు సాయిలు, ఆధ్వర్యంలో బాన్సువాడ డివిజన్ అంబేద్కర్ సంఘం నాయకులు కలిసి ఆర్థిక శుభాకాంక్షలు తెలియజేశారు.

# పేద విద్యార్థులకు బాసటగా మహా ఆది సేవ సంస్థ..

## డాక్టర్ సినపల్లి విజయకుమార్



వర్ధన్నపేట,జూన్16,టైమ్స్ ఆఫ్ వార్త:

పేదరికముతో చదువుకోలేని విద్యార్థులకు మహా ఆది సేవ సంస్థ బాసటగా ఉంటుందని సంస్థ సభ్యులు డాక్టర్ సినపెల్లి విజయకుమార్ అన్నారు.సోమవారంమహా ఆది సేవ సమితి అద్వర్యంలో వర్ధన్నపేట మండలంలోని లేబర్తి గ్రామానికి చెందిన కడు బీద విద్యార్థిని తాటికాయల యాదగిరి (లేట్) కుమార్తె అరుంధతి ఎం.ఎల్.టి. వోకేషనల్ హన్మకొండలోని మాస్ ఒకేషనల్ కాలేజీలో సంవత్సరం క్రితం కోర్స్ పూర్తి చేసి కోర్స్ ఫీజు బకాయి ఉండడం వలన సర్టిఫికెట్స్ కాలేజీ దగ్గరే ఉన్నాయని మాస్ సభ్యుల ద్వారా తెల్సుకొని బకాయి కట్టాల్సిన రూ.7000 రూపాయలు.. మాస్ సంస్థ లోని కార్పస్ ఫండ్ నుండి చెల్లించి అరుంధతి కి సర్టిఫికెట్స్ ఇప్పించడం జరిగినదనీ తెలిపారు.ఖమ్మం జిల్లా వెంకటయపాలెం గ్రామానికి చెందిన నంద్రు సాయి కిరణ్ కాకతీయ మెడికల్ కాలేజీలో లో ఎంబిబిఎస్ 3 వ సంవత్సరం చదువుతున్న కడు బీద పరిస్తుతులలో ఉండి.. హాస్టల్ ఫీజు, మెస్ ఫీజు కి కట్టడానికి ఇబ్బందిగా ఉండి, ఒక్క పూట భోజనం చేస్తున్నాడని మాస్ దృష్టికి రావడంతో సాయి కిరణ్ కి మెస్ ఛార్జిల నిమిత్తం రానున్న 10 నెలలకు నెలకు రూ. 3000/- చొప్పున సహాయం చేయదలచి, మొదటి నెలకుగాను రూ.3000/- రూపాయలు అందించినట్లు తెలిపారు. మహా ఆది సేవ సంస్థ మాస్ ఆధ్వర్యంలో ఇప్పటి వరకు రూ. 2200000/( ఇరవై రెండు లక్షల రూపాయలు) రెండు తెలుగు రాష్టాలలో పెదవిద్యార్థులకు సహాయం చేయడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ బోరగాల మొహన్ రావు మాట్లాడుతూ... మహనీయుడు అంబేద్కర్ నినాదం పే బ్యాక్ టు థి సొసైటీ లో భాగంగా మాస్ సంస్థ గొప్ప బృహత్కర కార్యక్రమంలో తనను భాగస్వామ్యం చేయడం చాలా ఆనందంగా ఉందని అన్నారు. మాదిగ కులంలో ఆర్థికంగా సెటిల్ అయినవాళు పేద విద్యార్థుల గురుంచి పెద్ద మనస్సు తో అలోచన చేసి, ఆర్థిక సహాయం చేయడానికి ముందుకు రావాలని కోరారు. అవసరం ఉన్న విద్యార్థులు మాస్ జిల్లా బాద్యులు డాక్టర్ విజయ్ కుమార్ సీనపల్లిని 9010730380 లో సంప్రదించగలరని తెలియచేసారు. ఈ కార్యక్రమంలో మాస్ ప్రతినిధులు డాక్టర్ బోరగాల రాజ్ మోహన్, డాక్టర్ వర్కలా మహేందర్, వరంగల్ జిల్లా మాస్ బాద్యులు డాక్టర్ విజయ్ కుమార్ సీనపల్లి తదితరులు పాల్గొన్నారు.

# అవినీతి ఎక్కడుందో చెప్పాలి..

మొదటి పేజీ తరువాయి

ఇతర నాయకులతో కలిసి కెటిఆర్ మీడియాతో మాట్లాడారు. ఎసిబి విచారణలో ఉదయం నుంచీ ఒకటే ప్రశ్న తిప్పి తిప్పి అడిగారని మండిపడ్డారు. అసలు ఈ కేసులో అవినీతి ఎక్కడ ఉందని ఎసిబి అధికారులనే తానే ప్రశ్నించినట్లు తెలిపారు. రేవంత్ రెడ్డి జైలుకెళ్లినందుకు, తమల్నీ కూడా జైల్లో పెట్టాలని చూస్తున్నారని ఆరోపించారు. తమను జైల్లో పెట్టి పైశాచిక ఆనందం పొందాలని చూస్తున్నారని మండిపడ్డారు. తనను అరెస్ట్ చేస్తే చేసుకోండని ఎసిబి అధికారులకు చెప్పానని, అదే చేసి ఉంటే జైల్లో విశ్రాంతి తీసుకుంటానని తెలిపారు. ఇలా తనపై వందల కొద్దీ కేసులు పెట్టినా, జైల్లో పెట్టినా భయపడేది లేదని కెటిఆర్ తేల్చి చెప్పారు. దేశంలో ఏ రాజకీయ నాయకుడు సాహసించని లై డిటెక్టర్ పరీక్షకు సిద్ధమని తానంటే రావడానికి రేవంత్ రెడ్డికి ధైర్యం లేదని కెటిఆర్ ఎద్దేవా చేశారు. మొదటి సంవత్సరం ఫార్ములా రేసు విజయవంతం కావడంతో రెండవ సంవత్సరం కూడా ఎలాగైనా హైదరాబాద్లోనే నిర్వహించాలని బిఆర్ఎస్ ప్రభుత్వం విధానపర నిర్ణయం తీసుకుందని, అందులో భాగంగానే నిర్వహణ సంస్థ బ్యాంకు ఖాతాకు డబ్బులు పంపించిన విషయాన్ని ఎసిబి అధికారులకు వివరించానని తెలిపారు.


# జనగణనకు నోటిఫికేషన్..

మొదటి పేజీ తరువాయి

క్షేత్రస్థాయిలో సమాచారం సేకరించే సిబ్బందికి, సూపర్వైజర్లకు 45 వేల మందికి పైగా ఫీల్డ్ ట్రైనర్లు శిక్షణ ఇస్తారు. వారికి 1800 మంది మాస్టర్ ట్రైనర్లు శిక్షణ ఇస్తారు. వారికి శిక్షణ ఇవ్వడానికి జాతీయస్థాయిలో 100 మంది శిక్షకులు ఉంటారు. జనగణనలో భాగంగా ఎన్యూమరేటర్లు 30కి పైగా ప్రశ్నలు అడిగి పౌరుల నుంచి సమాధానం రాబడతారు.
–రు ఎలాంటి ఇంట్లో ఉంటున్నారు? ఇంట్లో ఇంటర్నెట్ కనెక్షన్ ఉందా? వాడే వాహనాలేంటి? తినే తిండి, నీటి వనరులేంటి? ఇంటి పెద్ద స్త్రీయా? పురుషుడా? తదితర వివరాలను ఈ గణనలో భాగంగా సేకరించనున్నారు. ప్రజల నుంచి సమాచారం సేకరించే సమయంలోగానీ, ప్రసార సమయంలోగానీ, భద్రపరిచాకగానీ.. ఎక్కడా లీక్ కాకుండా అత్యంత కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయనున్నట్టు ప్రభుత్వం తెలిపింది.

# బనకచర్లపై నిర్ణయం తీసుకోలేదు

మొదటి పేజీ తరువాయి



ఇప్పటివరకు ఏపీ, తెలంగాణ రాష్ట్రాల నుంచి ఎటువంటి సమాచార మార్పిడి జరగలేదని, ఇద్దరు ముఖ్యమంత్రులు చర్చించుకోవాల్సిన అవసరం ఉందని కిషన్రెడ్డి అభిప్రాయపడ్డారు. గతంలో కాళేశ్వరం ప్రాజెక్టును ప్రారంభిస్తున్న సమయంలో అప్పటి ముఖ్యమంత్రి కేసీఆర్ మాట్లాడుతూ –రెండు తెలుగు రాష్ట్రాల్లో గుణాత్మక మార్పు వచ్చిందని చెబుతూ భేషజాలు లేవు, బేసిన్ల గొడవ లేదు, అపోహలు లేవు, వివాదాలు అక్కర్లేదు, వివాదాలే కావాలంటే మరో తరానికి కూడా మనం నీళ్లు ఇవ్వలేము' అని అన్న సంగతిని గుర్తు చేశారు. గతంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం తెలంగాణ నుంచి మూడు టీఎంసీల నీరు తన్నుకుపోతున్న సమయంలో కేసీఆర్ ఫాంహౌస్లో ఉండి స్పందించలేదని అన్నారు. కాళేశ్వరం విషయంలో అప్పుడు, ఇప్పుడూ బీజేపీ ఒకే మాట చెబుతోందని కిషన్రెడ్డి అన్నారు. ఈ ప్రాజెక్టు నిర్మాణంలో దోపిడీ జరిగిందని, ఆర్థికంగా, సాంకేతికంగా ఈ ప్రాజెక్టు సాధ్యసాధ్యాల పరంగా అనేక అనుమానాలు ఉన్నాయని తెలంగాణ ఇరిగేషన్ రంగానికి చెందిన నిపుణులు అప్పుడే చెప్పారని అన్నారు. బీఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు కూడా కాళేశ్వరం అవినీతిపై సీబీఐ దర్యాప్తు కోరాం, ఇప్పుడు కూడా అదే డిమాండ్ చేస్తున్నామని కిషన్రెడ్డి వెల్లడించారు.

PRINTED, PUBLISHED & OWNED BY MANKALA DASU, H.NO, 3-8-289, Road No. 2 SURYODAYA COLONY , LB NAGAR, HYDERABAD-36. PRINTED AT y.v. reddy, binding works, h.no.5-20, shivani hotel line, gurga nagar, Hyderabad-36, Telangana.Editor MANKALA DASU, RNI NO. APTEL/2007/22828 CELL: 9705506999